# వాస్తవ నేస్తం

తెలుగు దిన పత్రిక

ప్రతి సిరా చుక్కలో - వాస్తవం పక్కా...



విలేకరులు కావలెను

http://vaasthavanestham.com

వాస్తవ నేస్తం తెలుగు దిన పత్రిక

సంప్రదించండి

తెలంగాణ 8099779988

ఆంధ్రప్రదేశ్ 9985337979

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో

వాస్తవ నేస్తం దిన పత్రికలో పనిచేయుటకు ఉత్సాహవంతులైన

- జిల్లా బ్యూరో చీఫ్‌లు
- జిల్లా స్టాఫ్ రిపోర్టలు
- నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు
- మండల రిపోర్టర్లు కావలెను



సంపుటి : 2 | సంచిక : 219 | శుక్రవారం 16 ఫిబ్రవరి 2024 | పేజీలు : 8 | వెల : 5/-

Published form Adilabad, Circulated by Hyderabad, Rangareddy, Medak, Sangareddy, Siddipet, Nalgonda, Medchal Malkajgiri


## ఆపరేషన్ ఆకర్ష్‌కు

# గ్రీన్ సిగ్నల్



- వివిధ కారణాలతో బయటకు వెళ్లిపోయిన
- పాత నాయకులను తిరిగిరప్పించడంపై అధి నాయకత్వం
- రాజకీయ ప్రత్యర్థులపై పంజా గట్టిగానే విసరాలని సీఎం డిసైడైనట్టు ప్రచారం

తెలంగాణ కాంగ్రెస్ గేట్లెత్తిందా ఆపరేషన్ ఆకర్ష్‌కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చేసిందా? అంటే.. అవుననే అంటున్నాయి జరుగుతున్న పరిణామాలు. వివిధ కారణాలతో బయటకు వెళ్లిపోయిన పాత నాయకులను తిరిగిరప్పించడంపై అధి నాయకత్వం సీరియస్‌గా దృష్టిపెట్టినట్టు చెబుతున్నాయి పార్టీ వర్గాలు. పార్లమెంట్ ఎన్నికలకు ముందు.. రాజకీయ ప్రత్యర్థులపై పంజా గట్టిగానే విసరాలని సీఎం డిసైడైనట్టు ప్రచారం జరుగుతోంది.దాని చుట్టూనే ఇప్పుడు పార్టీలో చర్చ జరుగుతోంది. ఢిల్లీ టూర్‌లో పెద్దపల్లి ఎంపీ వెంకటేష్ నేతకు పార్టీ ప్రధాన కారుదర్శి కేసీ వేణుగోపాల్ తో కండువా కప్పించారు సీఎం రేవంత్‌రెడ్డి. అదే సమయంలో మన్నే జీవన్ రెడ్డికూడా కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. మహబూబ్ నగర్ ఎంపీ టిక్కెట్ కోసం ఆయన ప్రయత్నాలు మొదలుపెట్టినట్టు సమాచారం.

-3లో



# పదేళ్లు.. చేసిందేమీ లేదు

- హరీశ్‌కు అధికారం కోసం ఔరంగజేబు అవతారమెత్తాల్సిందే'
- అందుకే ప్రజలు బీఆర్ఎస్‌ను గద్దె దించారు: సీఎం రేవంత్ రెడ్డి
- గత ప్రభుత్వ అన్యాయాలను గుర్తించే ప్రజలు బీఆర్ఎస్‌ను గద్దె దించారన్న ముఖ్యమంత్రి
- ఉద్యోగ నియామకాలు చేపట్టకుండా గత ప్రభుత్వం నిర్లక్ష్యం వహించిందని ఆరోపణ
- బీఆర్ఎస్ ఉద్యోగాలు ఊడగొడితే... ఉద్యోగాలు ఇస్తామని మేం చెప్పామన్న రేవంత్ రెడ్డి

వాస్తవ నేస్తం, హైదరాబాద్

కేసీఆర్, హరీశ్‌రావుపై సీఎం రేవంత్‌రెడ్డి విమర్శలు గుప్పించారు. అసెంబ్లీకి రావడానికి కేసీఆర్‌కు కాళ్ల నొప్పులొస్తాయని ఎద్దేవా చేశారు. నల్గొండకు వెళ్లడానికి మాత్రం ఎలాంటి నొప్పులు ఉండవని మండిప?డ్డారు. సీఎం రేవంత్‌రెడ్డి.. ఎల్బీ స్టేడియంలో గురుకుల ఉపాధ్యాయ నియామక పత్రాల అందజేసే కార్యక్రమంతో పాల్గొని మాట్లాడారు. హరీశ్‌కు అధికారం రావాలంటే ఔరంగజేబు అవతారమెత్తాల్సిందేనని అన్నారు. పదేళ్లు చేసిందేమీ లేదు.. మేము రాగానే అక్కసు వెళ్లగక్కుతున్నారు. ఇందిరమ్మ రాజ్యానికి తెలంగాణ ప్రజలు మళ్లీ అధికారం కట్టబెట్టారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గురువారం అన్నారు. గత ప్రభుత్వ అన్యాయాలను గుర్తించే ప్రజలు బీఆర్ఎస్‌ను గద్దె దించారన్నారు. కొత్తగా ఎంపికైన ప్రభుత్వ గురుకుల ఉపాధ్యాయులకు ఎల్బీ స్టేడియంలో నియామక పత్రాలను ముఖ్యమంత్రి అందించారు. 'ఉద్యోగ నియామకాల విషయంలో పదేళ్లు బీఆరెస్ నిర్లక్ష్యం వహించింది. వాళ్ల ఉద్యోగాలు ఊడగొట్టగానే మీకు ఉద్యోగాలు వచ్చాయి. 30లక్షల మంది నిరుద్యోగులకు ఇచ్చిన మాట ప్రకారం నియామకాలు చేపడుతున్నాం. యూపీఎస్సీ తరహాలో టీఎస్పీఎస్సీలో నియామకాలు చేపట్టాలని నిర్ణయించాం. త్వరలోనే గ్రూప్ 1 పరీక్షను నిర్వహించబోతున్నాం. మా ప్రభుత్వం పేదల కోసం పని చేస్తుంటే.. మామా అల్లుళ్లు మమ్మల్ని తిట్టిన తిట్టు తిట్టకుండా -మిగతా3లో

## రాష్ట్రం తెచ్చుకున్నదే

# ఉద్యోగాల కోసం

- తెలంగాణలో సామాజిక, ఆర్థిక అసమానతలు ఉన్నాయి
- తెలంగాణపై రూ.7.11 లక్షల కోట్ల అప్పుల భారం ఉంది: మల్లు భట్టి విక్రమార్క
- గతంలో బడ్జెట్‌కు ప్రతి సంవత్సరం ఇరవై శాతం పెంచుకుంటూ పోయారు
- బడ్జెట్, బడ్జెటేతర రుణాలను ఎఫ్ఆర్బీఎం కింద చూస్తామని కేంద్రం చెప్పిందని వెల్లడి
- రాష్ట్రంలో ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని దుస్థితికి రాష్ట్రాన్ని తీసుకొచ్చిన గత ప్రభుత్వం
- జీఎస్‌డీపీకి అనుగుణంగానే 60వేల కోట్ల రూపాయలు బడ్జెట్‌లో చూపించాము
- 10 సంవత్సరాలు అధికారంలో ఉండి గ్రూప్ -1 వేయలేకపోయారు.
- ఎంత మంది తల్లులు కన్నీళ్లు పెట్టుకున్నారో మీకు తెలియదు



వాస్తవ నేస్తం, హైదరాబాద్

తెలంగాణపై మొత్తం రూ.7.11 లక్షల కోట్ల అప్పుల భారం ఉందని ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ... తెలంగాణలో సామాజిక, ఆర్థిక అసమానతలు ఉన్నాయన్నారు. అసమానతలను తొలగించేందుకు బడ్జెట్ ద్వారా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. సామాజిక సమానత్వంలో భాగంగా బడ్జెట్‌లో కేటాయింపులు జరుపుతామన్నారు. గతంలో బడ్జెట్‌కు ప్రతి సంవత్సరం ఇరవై శాతం పెంచుకుంటూ పోయారని తెలిపారు. రాజస్థాన్‌లో బడ్జెట్ కంటే అధికంగా ఖర్చు చేశారని తెలిపారు. రాజస్థాన్‌లో రూ.2.5 లక్షల కోట్ల బడ్జెట్ పెడితే రూ.2.9 -మిగతా3లో

## సీఎం కావాలనే ప్లాన్‌లో

# హరీశ్ ఉన్నారు



- బీఆర్ఎస్ నాలుగు ముక్కలు కావడం ఖాయం: మంత్రి కోమటిరెడ్డి
- కేసీఆర్, కేటీఆర్ లకు హరీశ్ రావు వెన్నుపోటు పొడిచేలా ఉన్నారు

వాస్తవ నేస్తం, హైదరాబాద్

త్వరలోనే బీఆర్ఎస్ పార్టీ నాలుగు ముక్కలు కావడం ఖాయమని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆసక్తికర కామెంట్స్ చేశారు. అలాగే, మాజీ మంత్రి హరీష్ రావు వ్యాఖ్యలు కేసీఆర్, కేటీఆర్‌కు వెన్నుపోటు పొడిచేలా ఉన్నాయని అన్నారు. కాగా, మంత్రి కోమటిరెడ్డి అసెంబ్లీ లాబీలో మీడియాతో చిట్‌చాట్‌లో భాగంగా మాట్లాడుతూ.. హరీష్‌రావు ముఖ్యమంత్రి కావాలనే ప్లాన్‌లో ఉన్నట్టున్నాడు. కేసీఆర్‌ను వ్యతిరేకించే వస్తే మేము అందుకు సపోర్టు చేస్తాం. బీఆర్ఎస్ పార్టీ కేటీఆర్, హరీష్‌రావు, కవిత పేర్ల మీదుగా విడిపోతుంది. -మిగతా3లో

# కాళేశ్వరంపై కాగ్ అక్షింతలు



- కాళేశ్వరం పై కాగ్ నివేదిక
- గత ప్రభుత్వ విధానాలను తప్పు పట్టిన కాగ్
- ఖర్చు పెరిగింది..అయకట్టు పెరగలేదు
- ఖర్చు పెరిగింది తప్ప అదనపు ప్రయోజనం దక్కలేదు
- అనుకూలంగా లేని ప్రదేశం లో మల్లన్న సాగర్
- రీ ఇంజినీరింగ్ తో చేసిన కొన్ని పనులు నిరర్థకం
- ప్రభుత్వ ఖజానాకు రూ.765 కోట్ల నష్టం
- అవసరంలేకున్నా మూడో టీఎంసీ పనులు.. రూ.25 వేల కోట్ల ఖర్చు
- కాగ్ రిపోర్టును అసెంబ్లీలో ప్రవేశ పెట్టిన ప్రభుత్వం

వాస్తవ నేస్తం, హైదరాబాద్

కాళేశ్వరం ప్రాజెక్టులో రీ ఇంజినీరింగ్, మార్పుల కారణంగా ఖర్చు పెరిగింది తప్ప అదనంగా ఎలాంటి ప్రయోజనం చేకూరలేదని కాగ్ వెల్లడించింది. మార్పుల వల్ల గతంలో చేసిన కొన్ని పనులు నిరర్థకంగా మారాయని తెలిపింది. దీంతో రూ.765 కోట్లు నష్టం వాటిల్లిందని తన రిపోర్టులో వెల్లడించింది. కాళేశ్వరం ప్రాజెక్ట మూడో టీఎంసీ పనులను అనవసరంగా చేపట్టినట్లు అయిందని, దీనికి అదనంగా రూ.25 వేల కోట్లు ఖర్చయిందని తెలిపింది. ఈ మేరకు ప్రభుత్వం గురువారం కాగ్ నివేదికను అసెంబ్లీలో ప్రవేశపెట్టింది. -మిగతా3లో

# రాజ్యసభ నామినేషన్లు ఏకగ్రీవమే



వాస్తవ నేస్తం, హైదరాబాద్

కాంగ్రెస్ తరపున తెలంగాణ నుంచి రాజ్యసభ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు రేణుకాచౌదరి, అనిల్ కుమార్ యాదవ్‌లు రాజ్యసభకు నామినేషన్ దాఖలు చేశారు. టీపీసీసీ చీఫ్, సీఎం రేవంత్ రెడ్డి, ఏఐసీసీ నేత దీపాదాస్ మున్షీ సమక్షంలో వారు అసెంబ్లీ రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలు అందజేశారు. వారు మూడు సెట్లుగా నామినేషన్ వేశారు. కాంగ్రెస్ అభ్యర్థులతో పాటు బీఆర్ఎస్ అభ్యర్థిగా వద్దిరాజు రవి చంద్ర రాజ్యసభ ఎన్నికకు నామినేషన్ దాఖలు చేశారు. ఆయనతో పాటు పలువురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. కాగా, ఇవాల్టితో నామినేషన్ల గడువు ముగిసింది. రేపు నామినేషన్లు పరిశీలన ఉంటుంది. 20వ తేదీన ఉపసంహరణ, 27న -మిగతా3లో

# ఎలక్టోరల్ బాండ్లు రాజ్యాంగ విరుద్ధం

**న్యూఢిల్లీ :** ఎలక్టోరల్ బాండ్ల చెల్లుబాటుపై సుప్రీంకోర్టు సంచలన తీర్పునిచ్చింది. ఈ బాండ్లు రాజ్యాంగ విరుద్ధం అని తేల్చి చెప్పింది. ఆర్టికల్ 19(1)(ఏ)తో పాటు సమాచార హక్కు చట్టానికి ఇవి విఘాతం కల్గిస్తున్నాయని స్పష్టం చేసింది. ఐదుగురు సభ్యులతో కూడిన ధర్మాసనం ఏకగ్రీవ తీర్పునిచ్చింది. నల్లధనం నిర్మూలనకు ఎలక్టోరల్ బాండ్స్ ఒక్కటే మార్గం కాదని వెల్లడించింది. రాజకీయ పార్టీలకు విరాళాలు ఇవ్వడం క్విడ్ ప్రోకోకి దారి తీస్తుందని సుప్రీం కోర్టు వ్యాఖ్యానించింది. చీఫ్ జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం ఈ తీర్పునిచ్చింది. ఇది కచ్చితంగా ప్రాథమిక హక్కుల ఉల్లంఘన కిందికే వస్తుందని స్పష్టం చేసింది. ఎలక్టోరల్ బాండ్‌లను సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్‌లపై విచారణ పూర్తైన సందర్భంగా ఈ తీర్పు వెలువరించింది. ఈ బాండ్స్‌ని విక్రయించకూడదని ఆదేశించింది. విరాళాలిచ్చిన వారి వివరాలు రహస్యంగా ఉంచడం తగదని మందలించింది. ఎన్నికల కమిషన్, ఎస్‌బీఐ తమతమ వెబ్‌సైట్‌లలో ఈ వివరాలు పొందుపరచాలని తేల్చి చెప్పింది ధర్మాసనం. పార్టీలకు వచ్చిన నిధులు ఎవరు ఇచ్చారో తెలియాలని వెల్లడించింది. 2018లో జనవరిలో కేంద్ర ప్రభుత్వం ఎలక్టోరల్ బాండ్లు వ్యవస్థను తీసుకొచ్చింది. రాజకీయ పార్టీకి కానీ...ఎన్నికల్లో పోటీ చేసే వ్యక్తులకు కానీ విరాళాలు అందించాలంటే ఈ బాండ్‌లు కొనుగోలు చేయాల్సి ఉంటుంది. ఈ బాండ్‌ల ద్వారానే ఆయా పార్టీలు లేదా వ్యక్తులు విరాళాలు తీసుకోవచ్చు. బ్లాక్ మనీని అడ్డుకునేందుకు ఈ స్కీమ్ తీసుకొచ్చామని కేంద్రం చెప్పినప్పటికీ కొందరు దీన్ని సవాల్ చేశారు. సుప్రీంకోర్టులో పిటిషన్ వేశారు. వీటిపై విచారణ చేపట్టిన సుప్రీంకోర్టు ఇలా తీర్పునిచ్చింది. 2019 నుంచి ఇప్పటి వరకూ ఎలక్టోరల్ బాండ్స్ ద్వారా రాజకీయ పార్టీలకు ఎంత మేర విరాళాలు వచ్చాయో లెక్కలన్నీ వెల్లడించాలని ఎస్‌బీఐని సుప్రీంకోర్టు ఆదేశించింది. మార్చి 13వ తేదీలోగా అన్ని వివరాలూ బయట పెట్టాలని స్పష్టం చేసింది. "ఎలక్టోరల్ బాండ్ స్కీమ్‌ని సుప్రీంకోర్టు నిలిపివేసింది. అందులోని అన్ని ప్రొవిజన్స్‌ని పక్కన పెట్టేసింది. ఈ పథకం ప్రాథమిక హక్కుల ఉల్లంఘన కిందకు వస్తుందని కోర్టు భావించింది. రాజకీయ పార్టీలకు ఎవరు విరాళాలు ఇస్తున్నారన్న కనీస సమాచారం ప్రజలకు తెలియాల్సిన అవసరముంది. అది వాళ్ల హక్కు. అపరిమిత విరాళాలనూ నిలిపివేయాలని ఆదేశించింది" ఎలక్టోరల్ బాండ్స్‌ను వెంటనే నిలిపివేయాలని.. వాటిని అమ్మకూడదని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు సుప్రీం కోర్టు ఆదేశాలు జారీ చేసింది. 2019 నుంచి ఇప్పటిదాకా జారీ చేసిన ఎలక్టోరల్ బాండ్స్ వివరాలను మూడు వారాల్లో(మార్చి 6వ తేదీలోగా) కేంద్ర ఎన్నికల సంఘానికి అందించాలని ఎస్బీఐను సుప్రీం ఆదేశించింది. అలాగే ఆ వివరాలను బహిర్గత పర్చాల్సిన అవసరం ఉందని.. ఎలక్టోరల్ బాండ్స్ ఏ రాజకీయ పార్టీకి ఎంత వచ్చాయన్న వివరాలు మార్చి 13వ తేదీ లోగా తన వెబ్‌సైట్‌లో పొందుపర్చాలని కేంద్ర ఎన్నికల సంఘాన్ని సుప్రీం ఆదేశించింది. మరోవైపు.. 2019 నుంచి



ఇప్పటిదాకా ఎలక్టోరల్ బాండ్స్ రూపంలో తీసుకున్న విరాళాలను మొత్తం వెనక్కి ఇచ్చేయాల్సిందేనని రాజకీయ పార్టీలకు సుప్రీం కోర్టు స్పష్టం చేసింది. ఇందుకోసం రాజకీయ పార్టీలకు 15 రోజుల గడువు ఇచ్చింది. రాజకీయ పార్టీలకు అందే నిధుల్లో పారదర్శకత తీసుకువచ్చే ప్రయత్నాల్లో భాగంగా కేంద్ర ప్రభుత్వం ఈ పథకాన్ని 2018 జనవరి 2న అమల్లోకి తెచ్చింది. ఈ పథకాన్ని సవాల్ చేస్తూ ఏడీఆర్, కాంగ్రెస్ నాయకురాలు జయా ఠాకుర్, సీపీఎం, మరో పిటిషనర్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. 2024 సార్వత్రిక ఎన్నికల కోసం ఎన్నికల బాండ్లను ప్రారంభించడానికి ముందే ఈ పథకంపై సమగ్ర విచారణ అవసరమని అక్టోబరు 10న సీనియర్ న్యాయవాది ప్రశాంత్ భూషణ్(ఏడీఆర్ తరఫున) చేసిన విజ్ఞప్తిని సుప్రీంకోర్టు పరిగణనలోకి తీసుకుంది. దీంతో కిందటి ఏడాది అక్టోబర్ 31న వాదనలు ప్రారంభమయ్యాయి. ఈ పిటిషన్లపై మూడు రోజులపాటు విచారణ జరిపిన రాజ్యాంగ ధర్మాసనం.. నవంబర్ 2వ తేదీన తీర్పు రిజర్వ్ చేస్తున్నట్లు ప్రకటించింది. ఈ కానిస్టిట్యూషన్ బెంచ్‌లో జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ జేబీ పార్దీవాలా, జస్టిస్ మనోజ్ మిశ్రా ఈ ధర్మాసనంలో సభ్యులుగా ఉన్నారు. ఈ పిటిషన్లపై విచారణ జరిపిన ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృత్వంలో రాజ్యాంగ ధర్మాసనం తీర్పును రిజర్వ్ చేసిన సంగతి తెలిసిందే. అదే సమయంలో.. సీల్డ్ కవర్‌లో 2023 సెప్టెంబర్ 30 వరకు ఎలక్టోరల్ బాండ్ల ద్వారా రాజకీయ పార్టీలకు అందిన నిధుల వివరాలు ఇవ్వాలని ఎన్నికల సంఘాన్ని ఆదేశించింది కూడా. ఎన్నికల బాండ్లు ఒక ప్రామిసరీ నోట్ లాంటివి. ఇవి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఎస్‌బీఐ)లో లభ్యం అవుతాయి. వ్యక్తులు, కంపెనీలు వీటిని కొనుగోలు చేయవచ్చు. అలా కొనుగోలు చేసిన వాటిని నచ్చిన రాజకీయ పార్టీలకు విరాళంగా ఇవ్వొచ్చు. రాజకీయ పార్టీలు తమకు వచ్చిన బాండ్లను నగదుగా మార్చుకొని పార్టీ కార్యక్రమాల కోసం వినియోగించుకుంటాయి. రాజకీయ పార్టీల విరాళాల విషయంలో పారదర్శకత తీసుకురావాలనే ఉద్దేశంతో కేంద్రంలోని అధికార బీజేపీ ప్రభుత్వం 2018లో ఈ ఎన్నికల బాండ్ల పథకాన్ని అమల్లోకి తీసుకొచ్చింది. అయితే, రాజకీయ పార్టీలు తాము స్వీకరించిన విరాళాల గురించి బహిర్గతం చేయాల్సిన అవసరం లేదని కేంద్ర ప్రభుత్వం ఆర్థిక చట్టం-2017 సవరణ చేసింది. దాంతో ఎన్నికల బాండ్ల విధానంలో పారదర్శకత లోపించిందని పలువురు విమర్శించారు. ఈ క్రమంలోనే ఈ పథకాన్ని సవాల్ చేస్తూ పిటిషన్లు దాఖలయ్యాయి. కేంద్రం తీసుకొచ్చిన ఎన్నికల బాండ్ల పథకం పారదర్శకత కొరవడంతో పాటు ప్రజాస్వామ్యాన్ని విధ్వంసం చేస్తోంది. అధికారప్రతిపక్ష పార్టీలకు సమాన అవకాశాలను కల్పించకపోగా అవినీతిని ప్రోత్సహిస్తోంది ఎన్నికల బాండ్ల ద్వారా ఇప్పటి వరకూ సమకూరిన నిధుల్లో అత్యధిక భాగం కేంద్రంలో, రాష్ట్రాల్లో అధికారంలో ఉన్న పార్టీలకే వెళ్లాయి. విపక్ష పార్టీలకు స్వల్ప మొత్తంలోనే విరాళాలు వచ్చాయి. ఈ మేరకు గణాంకాలతో సహా వివరించారు సీనియర్ లాయర్ ప్రశాంత్ భూషణ్ . ప్రపంచంలోని అనేక దేశాలు ఎన్నికల్లో నల్లధనం ప్రభావాన్ని అడ్డుకోవడానికి ప్రయత్నిస్తున్నాయి. మన దేశంలో నల్లధనాన్ని అరికట్టడానికి డిజిటల్ చెల్లింపుల విధానం అమలు, 2.38 లక్షల డొల్ల కంపెనీలపై చర్యలు వంటివి కేంద్రం తీసుకుంది. స్వచ్ఛమైన డబ్బే రాజకీయ పార్టీలకు విరాళాలుగా అందేలా చేయడానికి ఎన్నికల బాండ్ల పథకం రూపంలో కేంద్రం మరో ప్రయత్నం చేసింది. ఒక దశలో సీజేఐ జస్టిస్ చంద్రచూడ్ జోక్యం చేసుకుంటూ..."అధికార పార్టీకే అధిక విరాళాలు ఎందుకు వెళ్తున్నాయి. దీనికి కారణమేమిటి" అని ప్రశ్నించారు. ఎన్నికల బాండ్ల ద్వారా సమకూరిన మొత్తం నిధులను ఎన్నికల సంఘం వద్ద ఉంచి, దాని ద్వారా అన్ని పార్టీలకు సమానంగా పంపిణీ చేయవచ్చు కదా అని ఆయన సూచించారు.కేంద్రం తరఫున వాదించిన సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా బదులిస్తూ....'అప్పుడు అసలు విరాళాలే రావ'ని అభిప్రాయపడ్డారు. అంతకుముందు ఈ పిటిషన్లపై కేంద్ర ప్రభుత్వం తరఫున అటార్నీ జనరల్ ఆర్.వెంకటరమణి సుప్రీంకోర్టుకు అఫిడవిట్ సమర్పించారు. ఎన్నికల బాండ్ల నిధుల మూలాలకు సంబంధించిన సమాచారాన్ని తెలుసుకునే హక్కు దేశ పౌరులకు లేదని అందులో పేర్కొన్నారు. రాజకీయ పార్టీల నిధుల సమీకరణలో పారదర్శకత కోసం తీసుకొచ్చిన ఎన్నికల బాండ్ల పథకం లక్ష్య సాధనలో కొన్ని సమస్యలున్నాయి గోప్యత, విశ్వసనీయత కొందరికే పరిమితమవుతోంది ఎస్‌బీఐ వద్ద ఉన్న వివరాలను దర్యాప్తు సంస్థల ద్వారా ఏ రాజకీయ పార్టీకి, ఎవరు ఎంత విరాళం ఇచ్చారన్నది అధికారంలో ఉన్న వారు తెలుసుకోగలరు. అదే విపక్షంలో ఉన్న వారికి అటువంటి అవకాశం లేదు. అన్ని రాజకీయ పార్టీలకు సమాన అవకాశాలు కల్పించలేనప్పుడు పథకం నిష్పాక్షికత, పారదర్శకత ప్రశ్నార్థకమవుతుంది. రాజకీయ అభ్యంతరాలుఅసోసియేషన్ ఫర్ డెమొక్రటిక్ రిఫార్మ్స్ వెల్లడించిన వివరాల ప్రకారం.. 2016-17 ఆర్థిక సంవత్సరం నుంచి 2021-22 ఆర్థిక సంవత్సరం మధ్య ఎలక్టోరల్ బాండ్ల రూపంలో భారతీయ జనతా పార్టీకి రూ.5,127.97 కోట్ల మేర విరాళాలు వచ్చాయి. మిగతా అన్ని జాతీయ పార్టీలకు కలిసి కేవలం రూ.1,783.93 కోట్లు మాత్రమే వచ్చాయి. దీని ప్రకారం ఎలక్టోరల్ బాండ్లతో అధికార పార్టీకి ఎంతమేర ప్రయోజనం కలుగుతుందో అర్థం చేసుకోవచ్చని విపక్షాలు అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నాయి.

## 'ఇండియా' బ్లాక్‌కు మరో ఎదురుదెబ్బ.. ఎన్నికల్లో ఒంటరిగా పోటీ చేస్తామన్న ఫరూక్ అబ్దుల్లా



**శ్రీనగర్:** ప్రతిపక్షాల కూటమి 'ఇండియా' బ్లాక్‌కు మరో ఎదురుదెబ్బ తగిలింది. రానున్న లోక్‌సభ ఎన్నికల్లో ఒంటరిగా పోటీ చేయాలని జమ్ముకశ్మీర్‌కు చెందిన నేషనల్ కాన్ఫరెన్స్ (ఎన్సీ) నిర్ణయించింది. ఇతర రాజకీయ పార్టీలతో పొత్తు పెట్టుకోకుండా తమ పార్టీ పోటీ చేస్తుందని ఎన్సీ అధ్యక్షుడు ఫరూక్ అబ్దుల్లా (%ఖీుతీశీశిన చాఎంబశ్రీశ్రీఖష్ట%) తెలిపారు. 'సీట్ల భాగస్వామ్యానికి సంబంధించినంతవరకు, నేషనల్ కాన్ఫరెన్స్ తన సొంత బలంతో ఎన్నికల్లో పోటీ చేస్తుందని నేను స్పష్టం చేస్తున్నా. దాని గురించి రెండు అభిప్రాయాలు లేవు. ఇకపై దీని గురించి ఎలాంటి ప్రశ్నలు లేవు' అని అన్నారు. కాగా, ప్రతిపక్షాల కూటమి 'ఇండియా' బ్లాక్ నుంచి ఒక్కో పార్టీ తప్పుకుంటున్నాయి. ఈ కూటమి ఏర్పాటుకు కీలకంగా వ్యవహరించిన జేడీ(యూ) చీఫ్, బీహార్ సీఎం నితీశ్ కుమార్ తొలుత యూటర్న్ తీసుకున్నారు. మహాకూటమి ప్రభుత్వం నుంచి తప్పుకున్న ఆయన, ఎన్డీయే మద్దతుతో మరోసారి సీఎంగా ప్రమాణం చేయడంతోపాటు కొత్త ప్రభుత్వం ఏర్పాటు చేశారు. ఈ పరిణామాల నేపథ్యంలో ఢిల్లీ, పంజాబ్‌లో ఒంటరిగా పోటీ చేస్తామని ఆప్ చీఫ్, ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ తెలిపారు. అలాగే టీఎంసీ అధినేత్రి, బెంగాల్ సీఎం మమతా బెనర్జీ కూడా తమ రాష్ట్రంలో కాంగ్రెస్‌తో పొత్తు ఉండబోదని ఇప్పటికే స్పష్టం చేశారు.

## 1700 ఏళ్ల నాటి పురాతన గుడ్డు.. ఇప్పటికీ లోపల పచ్చసొన..!



పురావస్తు శాస్త్రవేత్తలు తవ్వకాలతో నాటి కాలంలో వాడే పనిముట్లు, వారు ఉపయోగించిన టెక్నాలజీ తదితరాలను వెలికితీస్తుంటారు. నాటి పూర్వీకుల వైభవం కళ్లముందుకు తీసుకురావడమే గాక తెలియని ఎన్నో అద్భుతాలను ఆవిష్కరిస్తుంటారు. అలాంటి ఒక అద్భుతమైన ఆవిష్కరణను తాజాగా పురావస్తు శాస్త్రవేత్తలు గుర్తించి వెలుగులోకి తీసుకొచ్చారు. మామూలుగా ఏ గుడ్డు అయినా సాధారణంగా కొన్ని రోజులు మాత్రమే నిల్వ ఉంటాయి. ఆ తర్వాత కుళ్లిపోడవం లేదా పాడైపోవడం జరుగుతుంది. కానీ పురావస్తు శాస్త్రవేత్తలు తాజాగా గుర్తించిన అద్భుత ఆవిష్కరణ అందర్నీ సంభ్రమాశ్చర్యాలకు లోను చేసింది. ఇంతకీ అదేంటంటే..? వివరాల్లోకెళ్తే.. శాస్తవేత్తలు.2007-2016 నుంచి జరుపుతున్న ఐలెస్‌బరీ త్రవ్వకాల్లో ఏకంగా 17 వందల ఏళ్ల నాటి పురాతన రోమన్ గుడ్డుని గుర్తించి వెలికితీశారు. తవ్వకాలు జరిపిన ప్రదేశాల్లో మరో మూడు గుడ్లు ఉన్నప్పటికీ అవి బయటకీ తీసే క్రమంలో పగిలి దుర్గంధం వెదజల్లింది. అయితే ఈ గుడ్డుని శాస్త్రవేత్తలు జాగ్రత్తగా వెలికితీశారు. నీటితో నిండి ఉన్న గొయ్యి నుంచి వీటిని బయటకు తీయడం జరిగింది. ఇది నాటి రోమన్‌ల వైభవాన్ని గుర్తు చేస్తోంది. ఇక మైక్రో స్కాన్‌లతో ఆ గుడ్డుని పరీక్షించగా దానిలో పచ్చసొన, తెల్లసొనతో చెక్కు చెదరకుండా ఉన్నట్లు చూపించాయి. అన్ని వేల ఏళ్ల నుంచి చెక్కు చెదరకుండా ఉండటం అందర్నీ చాలా ఆశ్చపర్చింది. నాటి రోమన్లు వాడే సాంకేతికత శాస్త్రవేత్తల్ని సంభ్రమాశ్చర్యాలకు లోను చేసింది. ఈ మేరకు ఆక్స్‌ఫర్డ్ ఆర్కియాలజీ సీనియర్ ప్రాజెక్ట్ మేనేజర్ ఎడ్వర్డ్ బిడ్డుల్ఫ్ మాట్లాడుతూ..అక్కడ తవ్వకాల్లో బయటపడిన వాటిని చూసి తాము ఒక్కసారిగా షాకయ్యామని, ఊహించని వాటిని కనుగొనడమే కాకుండా చెక్కుచెదరకుండా ఉండటం మమల్ని మరింత ఆశ్చర్యానికి గురిచేసిందని అ?న్నారు. ప్రపంచంలోనే వేల ఏళ్ల నాటి నుంచి చెక్కుచెదరకుండా ఉన్న తొలి కోడిగుడ్డు ఇదే అన్నారు. నిజానికి ఆ గుడ్డు లోపల ద్రవాలు ఉండవని అనుకున్నాం. అయితే స్కాన్‌లో పచ్చసొన, అల్బుమెన్ వంటివి కనిపించడం నిజంగా అద్భుతం అనిపించింది. దీన్ని తాము లండన్‌లో ఉన్న నేచురల్ హిస్టరీ మ్యూజియమ్‌కు తీసుకువెళ్లనున్నట్లు తెలిపారు. అలాగే ఆ గుడ్డుని సంరక్షించే పద్ధతుల గురించి ఆ మ్యూజియంలో ఉండే పక్షుల సంరక్షకులను సంప్రదించినట్లు పేర్కొన్నారు.

## అందుకే లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేయడం లేదు.. రాయ్‌బరేలీ ప్రజలకు సోనియా లేఖ



**న్యూఢిల్లీ:** కాంగ్రెస్ అధినాయకురాలు సోనియా గాంధీ తన నియోజకవర్గమైన ఉత్తరప్రదేశ్‌లోని రాయ్‌బరేలీ ప్రజలకు గురువారం భావోద్వేగంతో కూడిన లేఖ రాశారు. ఆరోగ్యం, వయస్సు పైబడటంతో వచ్చే సమస్యల కారణంగా రానున్న లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేయడం లేదని తెలిపారు. 'నేను ఇవాళ ఏ స్థాయిలో ఉన్నా అదంతా మీ వల్లనే అని గర్వంగా చెబుతున్నా. మీ నమ్మకాన్ని గౌరవించడానికి ఎల్లప్పుడూ నా వంతు కృషిచేశా. ఇప్పుడు ఆరోగ్యం, వయస్సు సమస్యల కారణంగా రానున్న లోక్‌సభ ఎన్నికల్లో నేను పోటీ చేయడం లేదు. ఈ నిర్ణయం తర్వాత మీకు నేరుగా సేవ చేసే అవకాశం ఉండదు. కానీ నా హృదయం, ఆత్మ ఎప్పుడూ మీతోనే ఉంటాయి' అని హిందీలో రాసిన ఆ లేఖలో పేర్కొన్నారు. కాగా, 2004 నుంచి వరుసగా రాయ్‌బరేలీ లోక్‌సభ నియోజకవర్గం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న 77 ఏళ్ల సోనియా గాంధీ, తన కుటుంబ సభ్యుల్లో ఒకరు ఆ స్థానం నుంచి పోటీ చేసే అవకాశం ఉందని పరోక్షంగా తెలిపారు. 'గతంలో మాదిరిగానే భవిష్యత్తులోనూ నాకు, నా కుటుంబానికి మీరు అండగా ఉంటారని నాకు తెలుసు' అని ఆ లేఖలో పేర్కొన్నారు. కాంగ్రెస్ మాజీ అధ్యక్షురాలైన సోనియా గాంధీ, రాజస్థాన్ నుంచి రాజ్యసభ స్థానానికి బుధవారం నామినేషన్ దాఖలు చేశారు.

## జార?ండ్‌లో బీహార్ ఫార్ములా? ఇద్దరు డిప్యూటీ సీఎంలు?



జార?ండ్‌లో చంపాయ్ సోరెన్ నేతృత్వంలోని ప్రభుత్వ మంత్రివర్గ విస్తరణ ఫిబ్రవరి 16న జరగనుంది. కొత్త కేబినెట్‌లో నాలుగైదు కొత్త ముఖాలు కనిపించనున్నాయి. ఇద్దరు మంత్రులకు డిప్యూటీ సీఎం హోదా దక్కనుందని సమాచారం. కాంగ్రెస్ కోటా నుంచి వచ్చిన నలుగురు మంత్రుల్లో బాదల్ పాత్రలేఖ్, బన్నా గుప్తా, రామేశ్వర్ ఓరాన్ సహా మరో ముగ్గురు మంత్రులను మార్చనున్నారు. జార?ండ్‌లో బీహార్ ఫార్ములాను అనుసరించనున్నట్లు తెలుస్తోంది. అలాగే భూషణ్ బడా, దీపికా పాండే, రామచంద్ర సింగ్‌లకు మంత్రులుగా అవకాశం కల్పించనున్నారని సమాచారం. మంత్రి పదవికి భూషణ్ బడా, దీపికా పాండే పేర్లు దాదాపు ఖాయమని, రామచంద్ర సింగ్ లేదా ప్రదీప్ యాదవ్ పేర్లపై చర్చ జరగుతోంది. బసంత్ సోరెన్ 2020లో జరిగిన దుమ్కా ఉపఎన్నికల్లో విజయం సాధించి, మొదటిసారి అసెంబ్లీకి చేరుకోగా, అతని పెద్ద కోడలు సీతా సోరెన్ జామా నుండి మూడవసారి ఎన్నికయ్యారు. జేఎంఎంలో హేమంత్ సోరెన్ తమ్ముడు బసంత్ సోరెన్, కోడలు సీతా సోరెన్‌లలో ఒకరికి మాత్రమే చోటు దక్కే అవకాశం కనిపిస్తోంది. మహిళా కమిషన్ లేదా మరేదైనా కమిషన్ చైర్‌పర్సన్‌గా సీతా సోరెన్‌కు మంత్రి హోదా ఇవ్వవచ్చనే వార్తలు వినిపిస్తున్నాయి.

# ఒకప్పటి ఆర్థిక అద్భుతం..

జపాన్‌ను ఒక ఆర్థిక అద్భుతంగా కీర్తిస్తుంటారు. రెండో ప్రపంచ యుద్ధంలో అణుబాంబుల దాడికి గురైనా అనూహ్యంగా పుంజుకున్న దేశంగా కొనియాడతారు. నిస్సారమైన భూముల నుంచి ప్రపంచంలోనే అమెరికా తర్వాత అతిపెద్ద ఆర్థిక వ్యవస్థల్లో ఒకటిగా అవతరించిందని ప్రశంసిస్తారు. ఇటీవలి వరకు దాని కీర్తి అలానే కొనసాగుతూ వచ్చింది. కానీ ప్రపంచ ఆర్థిక వ్యవస్థల్లో మూడో స్థానంలో ఉన్న జపాన్ తాజా గణాంకాల ప్రకారం నాలుగోస్థానానికి చేరినట్లు తెలిసింది. ఆ దేశ జీడీపీ 2023లో జర్మనీ కంటే తక్కువగా ఉంది. గతేడాది జపాన్ నామమాత్రపు జీడీపీ 4.2 ట్రిలియన్ డాలర్లుగా నమోదైంది. అదే సమయంలో జర్మనీది 4.4 ట్రిలియన్ డాలర్లుగా ఉంది. దాంతో జపాన్ ఒక స్థానం కిందకు వెళ్లినట్లైంది. జపాన్ వాస్తవిక జీడీపీ వృద్ధి అక్టోబర్-డిసెంబర్ త్రైమాసికంలో వార్షిక ప్రాతిపదికన 0.4 శాతం క్షీణించింది. నామమాత్రపు జీడీపీని ప్రస్తుత ధరల వద్ద, వాస్తవిక జీడీపీని స్థిర ధరల ఆధారంగా లెక్కిస్తారు. దేశంలో వృద్ధుల సంఖ్య పెరగడం, పిల్లల సంఖ్య తగ్గడం వల్ల జపాన్ ఆర్థిక వ్యవస్థ క్రమంగా పడిపోతుందని విశ్లేషకులు తెలిపారు. 2010 వరకు జపాన్ ప్రపంచంలోనే రెండో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉండేది. కానీ దానితర్వాత తన స్థానాన్ని కోల్పోయింది. దాంతో చైనా ఆ స్థానాన్ని భర్తీ చేసింది.



చిన్న, మధ్య తరహా పరిశ్రమలతో జపాన్, జర్మనీలు గణనీయమైన ఉత్పాదకత కోసం పటిష్ఠమైన ఆర్థిక వ్యవస్థలను నిర్మించుకున్నాయి. కానీ జపాన్‌తో పోలిస్తే జర్మనీ బలమైన ఆర్థిక పునాదులు నిర్మించుకుంది. ద్రవ్యోల్బణం కారణంగా జపాన్ కరెన్సీ రోజురోజు క్షీణిస్తోంది. వాహన తయారీ రంగంలో బలంగా ఉన్న జపాన్ విద్యుత్తు వాహనాలు, కొత్తగా వివిధ దేశాల్లో పుట్టుకొస్తున్న తయారీ సంస్థలతో సవాళ్లు ఎదుర్కొంటుందని నిపుణులు చెబుతున్నారు. జపాన్ దేశంలో శ్రామికశక్తి కొరత అధికంగా ఉందని చెబుతున్నారు. దాన్ని అధిగమించడానికి వలస విధానం ఒక మార్గమని విశ్లేషకులు సూచిస్తున్నారు. కానీ తమ దేశం మాత్రం విదేశీ కార్మికులను అనుమతించడం లేదంటున్నారు. దీంతో వైవిధ్యంలేని, వివక్షాపూరిత దేశంగా విమర్శలు ఎదుర్కొంటోందని చెబుతున్నారు.

కొంతకాలంగా జపాన్ జనాభా సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. కొన్నేళ్లుగా క్రమంగా తగ్గుతూ వస్తోన్న దేశ జనాభా.. గతేడాది రికార్డు స్థాయిలో క్షీణించింది. అంతకుముందు ఏడాదితో పోలిస్తే గతేడాది జననాల సంఖ్య దాదాపు ఐదు శాతం క్షీణించిందని ప్రభుత్వం పేర్కొంది. ఇది నిజంగా ఆందోళన కలిగించే పరిస్థితేనని పేర్కొన్న జపాన్ ప్రభుత్వం.. వివాహాలు, జననాలను ప్రోత్సహించేందుకు చర్యలు చేపడతామని వెల్లడించింది.

# అయోధ్యకు సీమా హైదర్ పాదయాత్ర.. సీఎంకు అభ్యర్థన!

అయోధ్యలో కొలువైన రామ్‌లల్లాను దర్శించేందుకు సీమా హైదర్ పాదయాత్ర చేపట్టాలని సంకల్పించింది. ఇందుకోసం ఆమె ఉత్తరప్రదేశ్ సీఎం యోగి నుంచి అనుమతి కోసం దరఖాస్తు చేసుకుంది. యూపీకి చెందిన సచిన్‌పై ప్రేమతో పాకిస్థాన్ నుంచి భారత్‌కు వచ్చిన సీమా హైదర్ తాను హిందూ ధర్మాన్ని అమితంగా గౌరవిస్తానని తెలిపింది. సీమా హైదర్ తాను కృష్ణ భక్తురాలిని చెప్పుకుంటుంది. ఫిబ్రవరి 14న ఆమె సుందరకాండ పఠిస్తూ వీడియోలో కనిపించింది. ఈ వీడిలో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. సీమా హైదర్ తాను హిందువుగా మారినట్లు తెలిపింది. పాకిస్థాన్‌లో ఉన్నప్పుడు కూడా తాను హిందువుల పండుగలను రహస్యంగా జరుపుకునేదానినని అమె వెల్లడించింది. సోషల్ మీడియాలో



సీమాహైదర్‌కు అమితమైన ఫ్యాన్ ఫాలోయింగ్ ఉంది. సీమా హైదర్ తన నలుగురు పిల్లలతో నేపాల్ మీదుగా అక్రమంగా భారతదేశానికి తరలివచ్చింది. ఆమె ప్రస్తుతం నోయిడాలో సచిన్‌తో కలిసి ఉంటోంది. కాలినడకన అయోధ్యకు వెళ్లాలనుకుంటున్న సీమా హైదర్ ఇందుకోసం యోగి ప్రభుత్వం నుంచి అనుమతి కోరింది. సీమా హైదర్ భారత పౌరసత్వం కోసం ఆమె తరపు లాయర్ ప్రయత్నిస్తున్నారు. సీమ అయోధ్యకు వెళ్లేందుకు చట్టపరమైన ప్రక్రియ త్వరలో పూర్తి కానున్నదని ఆమె తరపు న్యాయవాది ఏపీ సింగ్ తెలిపారు. కుటుంబ సభ్యులందరితో కలిసి రామ్‌లల్లా దర్శనానికి వెళ్లాలనుకుంటున్నట్లు సీమా మీడియాకు తెలిపింది. గ్రేటర్ నోయిడాలోని రబుపురా గ్రామం నుంచి అయోధ్య వరకు దాదాపు 645 కిలోమీటర్లు పాదయాత్ర చేపట్టాలనుకుంటున్నట్లు ఆమె తెలిపింది.

# కాళేశ్వరంపై కాగ్ అక్షింతలు

-మొదటి పేజి తరువాయి

కాళేశ్వరంపై కాగ్ నివేదికను ప్రభుత్వం గురువారం నాడు అసెంబ్లీలో ప్రవేశపెట్టింది. రిపోర్ట్ లో గత ప్రభుత్వ విధానాలను కాగ్ తప్పు పట్టింది. ప్రాజెక్టు వ్యయం 122 శాతం పెరిగింది. కానీ ఆయకట్టు 52 శాతం మాత్రమే పెరిగింది. ప్రాజెక్టు డీపీఆర్కు ముందు రూ.25వేల కోట్లతో ప్రతిపాదనలు వున్నాయి. ప్రాజెక్ట్ వ్యయం రూ.63వేల352 కోట్ల నుంచి రూ.లక్షా 2వేల 267 కోట్లు పెరిగిందని కాగ్ పేర్కొంది. ప్రాజెక్టుతో కలిగే ప్రయోజనాలను ఎక్కువ చేసి చూపించారు. ఏటా విద్యుత్ చార్జీల కోసం రూ.10వేల 374 కోట్లు ఖర్చు అవుతుంది. అదనంగా నిర్వాహణ ఖర్చు రూ.272 కోట్లు. ప్రాజెక్టు నిర్వాహణ ఖర్చు ఏడాదికి రూ.10వేల 647 కోట్లు. కాళేశ్వరం ప్రాజెక్టు అంచనా వ్యయం రూ.81,911 కోట్లు. ప్రాజెక్ట్ అంచనాలన్నిటికీ కలిపి ప్రభుత్వం ఒకేసారి అనుమతి ఇవ్వలేదు. విడతల వారీగా ఒక్కో పనికీ విడివిడిగా అనుమతులు జారీ చేశారు. 2022 మార్చి నాటికి మొత్తం రూ.లక్షా 10వేల 248 కోట్లు అనుమతులు ఇచ్చారు. కాళేశ్వరం ప్రాజెక్టు కోసం నిధులను ఎలా సమకూర్చుకున్నారో. ప్రభుత్వం నుంచి ఎలాంటి ఉత్తర్వులు లేవని కాగ్ పేర్కొంది. ప్రాజెక్ట్ నిధులు సమకూర్చుకోవడం కోసం కేఐసిసిఎల్ ఏర్పాటు చేశారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలతో కేఐసిసిఎలక ద్వారా రూ.87,449 కోట్ల రుణాలు సమీకరించారు. ఆ రుణాలపై ఏటా 7.8 శాతం నుండి 10.9 శాతం వడ్డీ చెల్లించాల్సి వస్తుంది. కొమరవెల్లి మల్లన్న సాగర్ ప్రాజెక్టు ప్రతిపాదించిన ప్రదేశం అనుకూలంగా లేదు. ప్రాజెక్ట్ నిర్మించే ప్రదేశంలో డీప్ సీటెడ్ వెర్టికల్ ఫాల్ట్ ఉందని ఎన్జీఆర్ఐ ఆధ్యయంలో పేర్కొంది. భూకంపాలపై లోతైన అధ్యయానాలేవి నిర్వహించకుండానే మల్లన్న సాగర్ నిర్మించారు. 50టీఎంసీల సామర్థ్యంతో రూ.6వేల126 కోట్లతో మల్లన్న సాగర్ నిర్మించారు. అంతరాష్ట్ర సమస్యలు..నిల్వ సామర్థ్యంపై సరైన అధ్యయనం చేయలేదు. కాళేశ్వరం బీపీఆర్ తయారు చేసిన వ్యాపోక్స్ పని తీరులో లోపాలు ఉన్నాయి. కాళేశ్వరం వ్యయం భారీగా పెరిగినప్పటికీ



ప్రయోజనాల్లో అదనపు పెరుగుదల లేదు. విద్యుత్ వినియోగానికి ఏటా రూ.3,555 అదనపు వ్యయం పెరిగింది. రీ ఇంజినీరింగ్, మార్పుల వల్ల అప్పటికే చేసిన కొన్ని పనులు ఉపయోగం లేకుండా పోయాయి. రీ ఇంజినీరింగ్, మార్పుల వల్ల రూ.765 కోట్ల నష్టం వాటిల్లింది. పనుల అప్పగింతలో నీటిపారుదల శాఖ తొందరపాటు ప్రదర్శించింది. డీపీఆర్ ఆమోదానికి ముందే రూ.25వేల కోట్ల విలువైన 17 పనులు అప్పగించారు. - డీపీఆర్ ఆమోదం తర్వాత కూడా ప్రాజెక్ట్ పనుల్లో మార్పులు చేశారు. అవసరం లేకున్నా కాళేశ్వరం మూడో టీఎంసీ పనులు చేపట్టారు. అదనపు టీఎంసీ వల్ల రూ.25వేల కోట్ల అదనపు వ్యయం అయింది. కాళేశ్వరం 56 పనుల్లో 13 పూర్తి అయ్యాయి. కాళేశ్వరంపై ఆదాయం లేదు కాబట్టి రుణాలు చెల్లింపు కష్టమని కాగ్ వ్యాఖ్యానించింది. కాళేశ్వరం ప్రభావం బడ్జెట్ పై పడుతుందని కాగ్ పేర్కొంది.

పీసీఎస్ఎస్ ప్రాజెక్టు అంచనా వ్యయం 38 వేల 500 కోట్లు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ విధానాలను కాగ్ తప్పుబట్టింది. పీసీఎస్ఎస్ ప్రాజెక్టు అంచనా వ్యయం 38 వేల 500 కోట్లు. అయితే.. రీ-ఇంజనీరింగ్ సమయంలో కాళేశ్వరం, ప్రాణహిత ప్రాజెక్టులు రెండింటికీ కలిపి 85 వేల 651.81 కోట్లు ఖర్చు అవుతుందని అంచనా వేసింది. రీ-ఇంజనీరింగ్ కారణంగా ఉమ్మడి ప్రాజెక్టు వ్యయం 122 శాతం మేర పెరిగిందని కాగ్ తెలిపింది. లక్ష్యంగా పెట్టుకున్న ఆయకట్టు 52.22 శాతం మేర మాత్రమే పెరిగిందని వెల్లడించింది.రీ-ఇంజనీరింగ్ తర్వాత కూడా కాళేశ్వరం ప్రాజెక్టు పనుల పరిధిలో మరిన్ని మార్పులు, చేర్పులు చేశారని కాగ్ తెలిపింది. ఫలితంగా కాళేశ్వరం ప్రాజెక్టు విలువ ఇప్పుడు లక్షా 47 వేల 427.41 కోట్లకు చేరిందని కాగ్ తన నివేదికలో వెల్లడించింది. అయితే.. లక్ష్యంగా పెట్టుకున్న ప్రయోజనాల్లో మాత్రం తదుపరి పెరుగుదల ఏమీ లేదని వివరించింది. ఆ విధంగా రెండు ప్రాజెక్టుల సంయుక్త విలువ ఇప్పుడు లక్షా 51 వేల 168.21 కోట్లుగా ఉంది.పీసీఎస్ఎస్ ప్రాజెక్టుతో పోలిస్తే.. రీ-ఇంజనీరింగ్ తర్వాత లిఫ్టులను నడపడానికి అయ్యే వార్షిక విద్యుచ్ఛక్తి 5, 643.39 మిలియన్ యూనిట్ల మేర పెరిగిందని కాగ్ తెలిపింది. విద్యుత్ వినియోగంపై ఏటా అయ్యే ఖర్చు 3 వేల 555.34 కోట్ల మేర పెరిగిందని వెల్లడించింది. పీసీఎస్ఎస్ ప్రాజెక్టు రీ-ఇంజనీరింగ్, ప్రాజెక్టు పనుల్లో కొన్ని భాగాలు నిరర్థకమయ్యాయని.. ఫలితంగా 767.78 కోట్ల రూపాయిలు నష్టం వాటిల్లిందని నివేదికలో కాగ్ వెల్లడించింది. ప్రాజెక్టు నుంచి ఊహించిన ప్రయోజనాలను ఎక్కువ చూపెట్టారని కాగ్ రిపోర్ట్ తెలిపింది. ప్రాజెక్టు వార్షిక ఖర్చులు తక్కువ చూపారని, కాళేశ్వరం ప్రాజెక్ట్ నీటి అమ్మకం ద్వారా రూ.1019కోట్ల ఆదాయాన్ని అంచనా వేశారని, ప్రాజెక్టు కోసం భారీగా రుణాలు సేకరించినట్టు కాగ్ రిపోర్టు పేర్కొంది. రూ.87 వేల కోట్లు సమకూర్చుకునేందుకు 15 బ్యాంకులతో ఒప్పందం కుదుర్చుకున్నారని, బడ్జెటేతర రుణాలపై ప్రభుత్వం ఎక్కువ ఆధారపడి ఉందని కాగ్ రిపోర్ట్ తెలిపిందిరుణాలు చెల్లింపులో కాలయాపన చేసిందని ప్రస్తావించింది. ప్రాజెక్టు నిర్వహణ కోసం ప్రతి సంవత్సరం రూ.700 కోట్ల నుంచి రూ.14,500 కోట్ల వరకు ఖర్చు అవుతుందని, రుణాల చెల్లింపు కోసం మళ్ళీ అప్పులు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని రిపోర్టులో వివరిందింది. కాళేశ్వరం అప్పు చెల్లించుకుంటూ పోతే 2036లో పూర్తవుతుందని కాగ్ నివేదిక అంచనా వేసింది. 'గ్రాంట్ల మళ్ళింపు జరిగింది. నిధుల దుర్వినియోగం జరిగింది. బకాయిలు వసూలు చేయలేకపోయారు. కొన్ని పనులకు అధిక బిల్లులు చెల్లించారు. సకాలంలో రికార్డులు సమర్పించలేదని కాగ్ స్పష్టం చేసింది.

# పదేళ్లు చేసిందేమీ లేదు

-మొదటి పేజి తరువాయి

తిడుతున్నారు. నువ్వు రాజీనామా చెయ్ నేను చేసి చూపిస్తా అని హరీశ్ అంటుండు. హరీశ్‌రావును చూస్తుంటే.. మరో ఔరంగజేబులా కనిపిస్తున్నారు. అధికారం కోసం సొంత వాళ్లపైనే కర్కశంగా ప్రవర్తించిన చరిత్ర ఔరంగజేబుది. పదేళ్లు మంత్రిగా ఉండి హరీశ్ ఏం చేశారు?. మేడిగడ్డపై చర్చకు అసెంబ్లీకి రమ్మంటే రాకుండా పారిపోయింర్రు. దశ బాగుంటే దిశతో పని లేదు. ప్రజలకు ఏం ద్రోహం చేశారో ఇప్పటికైనా కేసీఆర్ తెలుసుకోవాలి.

...3,650 రోజులు అధికారంలో ఉండి మీరు ఎందుకు ఉద్యోగాలు ఇవ్వలేదు?. మా ప్రభుత్వం ఏర్పడిన 70 రోజుల్లో 25వేల ఉద్యోగాల నియామకాలు చేపట్టాం. ఇది మీ కళ్లకు కనిపించడం లేదా?. మీరు ఉరితాళ్లు కట్టుకుని వేలాడినా..



ఇంకేం చేసినా.. ప్రజలు మీపై సానుభూతి చూపరు. బీఆరెస్ పాలనలో తండాలు, మారుమూల ప్రాంతాల్లో ఉన్న 6,450 సింగిల్ టీచర్ పాఠశాలలు మూసేశారు. పేదలకు విద్యను దూరం చేయాలనే కుట్రతోనే ఒకే గొడుకు కిందకు తీసుకోస్తాం. 20 ఎకరాల్లో ఒకే క్యాంపస్‌లో అన్ని రకాల గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేస్తాం. కొడంగల్‌లో దీన్ని పైలట్ ప్రాజెక్టుగా చేపడుతున్నాం. ఈ మోడల్‌ను అన్ని నియోజకవర్గాల్లో ఆచరణలోకి తీసుకొస్తాం. అన్ని నియోజకవర్గాల్లో ఇందుకు కావాల్సిన స్థలాలను సేకరించాలని అధికారులకు ఆదేశిస్తున్నా' అని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు.

# సీఎం కావాలనే ప్లాన్‌లో హరీశ్ ఉన్నారు

-మొదటి పేజి తరువాయి

బీఆర్ఎస్‌లో నాలుగు పార్టీలు అవుతాయి. హరీష్ రావు పార్టీలో ఎల్పీ లీడర్ కూడా కాలేడు. ఆయన 20 మందితో ఆ పార్టీ లీడర్ కావాలి. కేసీఆర్ కట్టే పట్టుకొని తిరుగుతున్నాడు.. ఆయన పులి ఎట్లా అవుతాడు. 60 కిలోలు ఉన్న వ్యక్తి పులి అయితే.. 86 కిలోలు ఉన్న నేనేం కావాలి. ఇంకో 20 ఏళ్ళు కాంగ్రెస్ పార్టీనే అధికారంలో ఉంటుంది అంటూ వ్యాఖ్యలు చేశారు.

మాజీ మంత్రి హరీశ్ రావును ఉద్దేశించి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. హరీశ్ రావు చేస్తున్న వ్యాఖ్యలు కేసీఆర్, కేటీఆర్ లకు వెన్నుపోటు పొడిచేలా ఉన్నాయని చెప్పారు. రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ పార్టీ కేటీఆర్, హరీశ్ రావు, కవితల పేర్ల మీద విడిపోతుందని అన్నారు. బీఆర్ఎస్ మొత్తం నాలుగు ముక్కలవుతుందని చెప్పారు. సీఎం కావాలనే ప్లాన్ లో హరీశ్ ఉన్నారని అన్నారు. అసెంబ్లీ లాబీలో మీడియాతో నిర్వహించిన చిట్ చాట్ లో



మాట్లడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.

బీఆర్ఎస్ లో ఉన్నంత కాలం హరీశ్ రావు కనీసం ఎల్పీ లీడర్ కూడా కాలేరని వెంకటరెడ్డి అన్నారు. 20 మంది ఎమ్మెల్యేలతో ఆ పార్టీ లీడర్ కావాలని ఆయనకు మంత్రి సూచించారు. 60 కిలోల బరువున్న కేసీఆర్ పులి అయితే... 86 కిలోలు ఉన్న తాను ఏం కావాలని అన్నారు. తెలంగాణలో మరో 20 ఏళ్లు కాంగ్రెస్ దే అధికారమని చెప్పారు.

**హరీశ్ రావు అధ్యక్షుడైతేనే బీఆర్ఎస్ బతుకుతుంది: కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి**

బీఆర్ఎస్ బతకాలంటే హరీశ్ రావు ఆ పార్టీకి అధ్యక్షుడిగా కావాలని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వ్యాఖ్యానించారు. గురువారం ఆయన మీడియాతో పిచ్చాపాటిగా మాట్లాడారు. అవినీతి మచ్చలేని బీఆర్ఎస్ నాయకులు తమ పార్టీలోకి వస్తే తీసుకుంటామన్నారు. అలాగే డబ్బులు ఉన్న నేతలు వస్తే ఎలా వాడుకోవాలో తమకు తెలుసునని చెప్పారు. ఎన్నిసార్లు అధికారంలో ఉంటామో చెప్పలేమన్నారు. ప్రభుత్వం పడిపోవడానికి ఒక్క ఉదంతం చాలని వ్యాఖ్యానించారు. అయిదేళ్లు తమ ప్రభుత్వానికి తిరుగు లేదన్నారు. బీఆర్ఎస్ బతకాలంటే హరీశ్ రావు అధ్యక్షుడు కావాలని ఆయన చెప్పారు.

# ఆపరేషన్ ఆకర్ష్‌కు గ్రీన్ సిగ్నల్...

**హైదరాబాద్ :** తెలంగాణ కాంగ్రెస్ గేట్లెత్తిందా ఆపరేషన్ ఆకర్ష్‌కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చేసిందా? అంటే.. అవుననే అంటున్నాయి జరుగుతున్న పరిణామాలు. వివిధ కారణాలతో బయటకు వెళ్లిపోయిన పాత నాయకులను తిరిగిరప్పించడంపై అధి నాయకత్వం సీరియస్‌గా దృష్టిపెట్టినట్టు చెబుతున్నాయి పార్టీ వర్గాలు. పార్లమెంట్ ఎన్నికలకు ముందు.. రాజకీయ ప్రత్యర్థులపై పంజా గట్టిగానే విసరాలని సీఎం డిసైడైనట్టు ప్రచారం జరుగుతోంది.దాని చుట్టూనే ఇప్పుడు పార్టీలో చర్చ జరుగుతోంది. ఢిల్లీ టూర్‌లో పెద్దపల్లి ఎంపీ వెంకటేష్ నేతకు పార్టీ ప్రధాన కారుదర్శి కేసీ వేణుగోపాల్ తో కండువా కప్పించారు సీఎం రేవంత్‌రెడ్డి. అదే సమయంలో మన్నే జీవన్ రెడ్డికూడా కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. మహబూబ్ నగర్ ఎంపీ టిక్కెట్ కోసం ఆయన ప్రయత్నాలు మొదలుపెట్టినట్టు సమాచారం. ఈ పరిణామాన్ని .. ఆపరేషన్ ఆకర్ష్‌కు తెరలేపినట్టుగానే చూడాలంటున్నాయి రాజకీయవర్గాలు. ఈసారి ఎట్టి పరిస్థితుల్లో 12 ఎంపీ సీట్లు గెలవాలన్న కసిగా ఉంది తెలంగాణ కాంగ్రెస్.సీఎంగా రేవంత్‌రెడ్డి ఎదుర్కోబోతున్న తొలి ఎన్నిక కావడంతో ఆయనకు కూడా ఇది సవాల్‌గా మారిందట. రాష్ట్రంలోఅధికారం లోకి రావడం ఒక ఎత్తయితే? వచ్చిన అధికార బలంతో పార్టీకి ఎక్కువ ఎంపీ సీట్లు గెలిపించి ఇవ్వడమన్నది మరో ఎత్తుగా భావిస్తున్నాయి రాజకీయవర్గాలు. సీఎంకి ఇది మేజర్ టాస్క్ కాబట్టి చేరికలు ఇంకాపెరిగే అవకాశం ఉందంటున్నారు. మరీ ముఖ్యంగా బీఆర్ఎస్ నుంచి నాయకులు కాంగ్రెస్‌లోకి క్యూ కడుతున్నట్టు స్పష్టం చేస్తున్నాయి తాజా పరిణామాలు. వెంకటేష్ నేతతో పాటు.. బీఆర్ఎస్‌లో కీలకంగా ఉన్న మర్రిజనార్దన్ రెడ్డి, నాగర్ కర్నూల్ ఎంపీ రాములు కూడా కాంగ్రెస్‌కు క్యూలో ఉన్నారనే టాక్ మొదలయింది. అలాగే మాజీ మంత్రి రాజయ్య కూడా గులాబీ కండువా తీసు పక్కన పెట్టేశారు. ఇప్పుడాయన మూడు రంగుల కండువా కప్పుకోవడం ఎప్పుడన్నది మాత్రమే తేలాల్సి ఉంది.ఇక, రంగారెడ్డి జిల్లా నుంచి మాజీ మంత్రి మహేందర్ రెడ్డి కూడా పార్టీ మారతారన్న ప్రచారం ఉంది. మరో సిట్టింగ్ ఎంపీ రంజిత్‌రెడ్డి మీద కూడా రూమర్స్‌నడుస్తున్నాయి. రంజిత్ రెడ్డి కారు దిగేయడానికి సిద్ధంగా ఉన్నారన్న ప్రచారం గట్టిగానే జరుగుతోంది. ఎంపీతోపాటు ఆయనకు సన్నిహితంగా ఉండే మరో నేత కూడా కాంగ్రెస్ గూటికి చేరతారన్న చర్చ జరుగుతోందిరాజకీయవర్గాల్లో. మొత్తంగా ప్రస్తుత వాతావరణాన్ని చూస్తుంటే?. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి వలసలు భారీగానే ఉండొచ్చని అంచనా వేస్తున్నారు పరిశీలకులు. మరి కొందరు ప్రత్యామ్నాయ ఏర్పాట్లలో కూడాఉన్నట్టు తెలుస్తోంది. మరి గులాబీ రేకులు ఎన్ని రాలిపోతాయో, అలా రాలకుండా పార్టీ అధిష్టానం ఏం ట్రీట్‌మెంట్ ఇస్తుందో చూడాలి.

## రాష్ట్రం తెచ్చుకున్నదే ఉద్యోగాల కోసం

-మొదటి పేజి తరువాయి



లక్షల కోట్లు ఖర్చు పెట్టారన్నారు. గతంలో మాదిరిగా 20 శాతం అధికంగా బడ్జెట్ పెడితే ప్రమాదమన్నారు. రాష్ట్రంపై మొత్తం రూ.7.11 లక్షల కోట్ల అప్పుల భారం ఉందన్నారు. బడ్జెట్, బడ్జెటేతర రుణాలను ఎఫ్ఆర్బీఎం కింద చూస్తామని కేంద్రం చెప్పిందన్నారు.

**రాష్ట్రంలో ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని దుస్థితికి రాష్ట్రాన్ని తీసుకొచ్చిన గత ప్రభుత్వం**

జీఎస్‌డీపీకి అనుగుణంగానే 60వేల కోట్ల రూపాయలు బడ్జెట్‌లో చూపించాము రాష్ట్రం తెచ్చుకున్నదే ఉద్యోగాల కోసం 10 సంవత్సరాలు అధికారంలో ఉండి గ్రూప్ -1 వేయలేకపోయారు. ఎంత మంది తల్లులు కన్నీళ్లు పెట్టుకున్నారో మీకు తెలియదు టీఎస్‌పీఎస్సీ ప్రక్షాళన చేశాం. ఉద్యోగాల నోటిఫికేషన్ కోసం 40 కోట్ల రూపాయలు ఇచ్చాము. 563 గ్రూప్-1 ఉద్యోగాల కోసం నోటిఫికేషన్ వేయబోతున్నాము. ఎల్ బి స్టేడియంలో 7వేల మంది స్టాఫ్ నర్సులకు నియామక పత్రాలు ఇచ్చాము సింగరేణిలో 441 మందికి అంబేద్కర్ విగ్రహం సాక్షిగా నియామక పత్రాలు ఇచ్చాము రాష్ట్రంలో ఉద్యోగాల జాతర మొదలు పెట్టాము. ఇది ఆరంభం మాత్రమే 13444 మందికి కానిస్టేబుల్స్‌కు నియామక పత్రాలు ఎల్ బి స్టేడియంలో ఇచ్చాము ఆరు గ్యారంటీల హామీలకు కట్టుబడి ఉన్నాము. గాలికి వదిలేయలేదు వాస్తవానికి దగ్గరగా బడ్జెట్ రూపాకల్పన చేసాము గత ప్రభుత్వం జీతాలు ఇవ్వలేని పరిస్థితికి బడ్జెట్ తీసుకువచ్చింది ఆరు గ్యారెంటిలకు 53వేలు కేటాయించాము.. ఇందులో తప్పేముంది ప్రతీ సెగ్మెంట్ కు ఇందిరమ్మ 3వేల కు పైగా కట్టిస్తాము మహాలక్ష్మీ పథకం దరఖాస్తుల పరిశీలన జరుగుతుంది. గతంలో ఆదాయం లేకున్నా 20 శాతం పెంచుకుంటూపోయారు పెట్టిన లెక్కలు ఖర్చు అయ్యాయా లేదా అన్నది గత 10 ఏళ్లు పట్టించు కోలేదు 2014 నుంచి 2023 వరకు 14,87,834 కోట్లు ప్రవేశ పెట్టగా ఖర్చు చేసింది 12,25,326 కోట్లు మాత్రమే- 2,62,518 కోట్లు ఖర్చు పెట్టలేదు 2023-24 వార్షిక సంవత్సరం లో కూడ బడ్జెట్‌లో 70 వేల రూపాయల వ్యత్యాసం ఉంది బడ్జెట్‌లో నిధులు కేటాయించి రాబడి రాకుండ ఎత్తి వేయడం వల్ల పేదలు, బడుగు బలహీన వర్గాల కొరకు కేటాయించిన సంక్షేమ పథకాలకు కోత పడుతుంది ఆదాయం బాగున్న తెలంగాణ రాష్ట్రం బడ్జెట్ లో పెట్టిన ఖర్చు 79 శాతం మాత్రమే ఉండటం దురదృష్టకరం

## శివ బాలకృష్ణ సోదరుడికి ఏసీబీ కోర్టులో చుక్కెదురు




**హైదరాబాద్:** హెచ్ఎండీఏ మాజీ డైరెక్టర్ శివ బాలకృష్ణ సోదరుడు నవీన్ కుమార్‌కు ఏసీబీ కోర్టులో చుక్కెదురు అయ్యింది. నవీన్ కుమార్ బెయిల్ పిటిషన్‌ను నాంపల్లి ఏసీబీ కోర్టు కొట్టివేసింది. శివ బాలకృష్ణ కేసులో ఆయన సోదరుడు నవీన్ కుమార్ కూడా అరెస్ట్ అయిన విషయం తెలిసిందే. ఈ కేసులో మూడు రోజుల క్రితం శివబాలకృష్ణ బెయిల్ పిటిషన్‌ను కూడా నాంపల్లి ఏసీబీ కోర్టు తోసిపుచ్చింది కాగా ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో శివబాలకృష్ణ అరెస్ట్ అయిన విషయం తెలిసిందే. ఇప్పటివరకు రూ.250 కోట్ల విలువైన అక్రమాస్తులను ఏబీసీ గుర్తించింది. ఈ వ్యవహారంలో ఆయన బినామీలను కూడా ఏసీబీ అదికారులు విచారించారు. మరోవైపు శివ బాలకృష్ణ ఆస్తులకు సంబంధించి లోతుగా ఆరాతీస్తున్నారు. ఆస్తులు, భూములు ఇంకా ఏమైనా ఉన్నాయా? అని సమాచారం సేకరిస్తున్నారు.

## రాజ్యసభ నామినేషన్లు ఏకగ్రీవమే

-మొదటి పేజి తరువాయి



ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు పోలింగ్ ప్రక్రియ ఉంటుంది. అదే రోజు సాయంత్రం 5 గంటల నుంచి ఓట్ల లెక్కింపు ఫలితాలు ఉంటాయి. అయితే మూడు స్థానాలకు మూడు నామినేషన్లు మాత్రమే దాఖలు కావడంతో ఏకగ్రీవం అవుతాయి. ఇక ఎలాంటి ఎన్నికల ప్రక్రియ నిర్వహించారు. మూడో స్థానానికి కాంగ్రెస్ పార్టీ పోటీ పెట్టకపోవడంతో ఏకగ్రీవం అయింది. బీజేపీ, మజ్లిస్ పార్టీలకు కలిపి పదిహేను మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. ఈ రెండు పార్టీలకు పోటీ చేయడానికి సరి పడా బలం లేదు. ఇతర పార్టీలకు కూడా మద్దతు ఇవ్వవు. అయితే మజ్లిస్ పార్టీ కాంగ్రెస్ కు మద్దతు ఇచ్చేందుకు అంగికిరిస్తే మూడో స్థానానికి కాంగ్రెస్ పెడుతుందన్న ప్రచారం జరిగింది. అయితే అలా చేసినా ఎమ్మెల్యేల ఫిరాయింపు దారులే గెలిపించాల్సి ఉంటుంది. లోక్ సభ ఎన్నికలకు ముందు ఇలాంటి ఫిరాయింరపుల గురించి జాగ్రత్త తీసుకోవాలనుకున్న కాంగ్రెస్ పార్టీ.. ఎన్నికల్లో పోటీ చేయకూడదని నిర్ణయం తీసుకున్నట్లుగా తెలుస్తోందిఆంధ్రప్రదేశ్‌లో అధికార వైసీపీకి 151 మంది ఎమ్మెల్యేలున్నారు. ప్రతిపక్ష టీడీపీకి 23 మంది. అయితే ఇందులో విశాఖ ఉక్కు ప్రైవైటీకరణను నిరసిస్తూ గంటా శ్రీనివాసరావు రాజీనామా చేయడంతో టీడీపీ బలం 22కి పడిపోయింది. రాజ్యసభ ఎన్నికల్లో గెలవాలంటే 44 మంది ఎమ్మెల్యేల మద్దతు కావాలి. అందులో సగం బలం మాత్రమే ఉండటంతో టీడీపీ పోటీ చేయాలని అనుకోలేదు. దీంతో వైసీపీ నుంచి మాజీ ఎంపీ వైవీ సుబ్బారెడ్డి, పాయకరావుపేట ఎమ్మెల్యే గొల్ల బాబూరావు, పారిశ్రామికవేత్త మేడా రఘునాథరెడ్డిలు నామినేషన్లు వేశారు. టీడీపీ పోటీచేయకపోవడంతో ఈ ముగ్గురూ ఏకగ్రీవంగా ఎన్నిక కావడం లాంఛనమే !

## మాకు కొట్లాట కొత్తేం కాదు: కేటీఆర్ ఆసక్తికర ట్వీట్

**హైదరాబాద్ :** తెలంగాణలో అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు హాట్ హాట్‌గా సాగుతున్నాయి. పరస్పర ఆరోపణల మొదలు.. అధికార, ప్రతిపక్ష ప్రధాన నేతలు వాడే భాష దాకా.. విమర్శల పర్వం కొనసాగుతోంది. ఈ క్రమంలో బుధవారం నాటి పరిణామాలు మరింత నాటకీయంగా సాగాయి. పదేళ్లపాటు అధికారపక్షంలో ఉన్న బీఆర్ఎస్.. తొలిసారి ప్రతిపక్ష హోదాలో ప్రభుత్వ తీరును నిరసిస్తూ సభ నుంచి వాకౌట్ చేసింది. ఇది ఇక్కడితోనే అయిపోలేదు. అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మాట్లాడేందుకు యత్నించగా.. సభ జరుగుతుండగా నిబంధనలు అందుకు అనుమతించవంటూ పోలీసులు అడ్డుకున్నారు. దీంతో.. అక్కడే రోడ్డు మీదే బైఠాయించి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు నిరసన తెలిపారు. ఈ సందర్భాన్ని ప్రస్తావిస్తూ తాజాగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎక్స్ ఖాతాలో ఓ ట్వీట్ చేశారు. మాకు కొట్లాట కొత్తేమీ కాదు! గతంలో ఇదే రోడ్ల మీద ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కోసం అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం పైన ఉద్యమం చేసి.. రాష్ట్రాన్ని సాధించిన చరిత్ర మా %దీ=ా% పార్టీకి ఉంది. జై తెలంగాణ అంటూ పోస్ట్ చేశారాయన. అసెంబ్లీలో నిన్నటి నిరసన.. తెలంగాణఉద్యమ కాలం నాటి రోజుల్ని గుర్తు చేసిందంటూ సందేశం ఉంచారు.

# సంపాదకీయం

## భారతీయ సినిమా పితామహులు ఫాల్కే

దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు గురించి భారత దేశములో తెలియని వారు ఉండరేమో. భారతీయ సినిమాకు గణనీయమైన సేవ చేసిన వారికి ప్రతి సంవత్సరం ఇచ్చే పురస్కారం దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు. భారతీయ సినిమాకు పితామహుడుగా భావించబడే ఫాల్కే జన్మదిన సందర్భంగా 1963లో ఈ పురస్కారం ఏర్పాటు చేయబడింది. అయితే ఫాల్కే గురించి మాత్రం చాలా మందికి తెలియ దంటే ఆశ్చర్యం కలుగ మానదు. భారతీయ సినిమా పరిశ్రమ ప్రపంచంలోనే అతిపెద్ద పరిశ్రమలలో ఒకటి. ఎన్నో వేల కుటుంబాలకు జీవనాధారంగా ఉంటూ, కోట్ల ప్రజానీకానికి వినోదాన్ని, ఆటవిడుపునూ అందిస్తున్న సాధనం సినిమా. భారత సినీ పరిశ్రమకు ఆద్యునిగా పేరు గాంచింది దాదాసాహెబ్ ఫాల్కే. అతను అసలు పేరు ధుండిరాజ్ గోవింద్ ఫాల్కే. 1896లో అతను బొంబాయి లోని వాట్సన్ హోటల్‌లో ఏసుక్రీస్తు చరితం పై ప్రదర్శించ బడిన సినిమాను చూడటం జరిగింది. ఆ ప్రభావంతో అతను హైందవ దేవతలను చూపుతూ సినిమాలు తియ్యాలన్న సంకల్పానికి వచ్చారు. 1913లో అతను తీసిన రాజా హరిశ్చంద్ర సినిమాతో మొదలైన అతను సినీ జీవితం 19 సంవత్సరాలు సాగింది. సినీ నిర్మాతగా, దర్శకుడుగా, స్క్రీన్‌ప్లే-రచయితగా ఈ కాలంలో అతను 95 చిత్రాలను, 26 లఘుచిత్రాలను రూపొందించారు. 1870లో నాసిక్‌లోని త్రయంబకేశ్వర్‌లో 1870 ఏప్రిల్ 30 న జన్మించారు. బొంబాయిలోని జెజె కాలేజ్ ఆఫ్ ఆర్ట్సులో, బరోడాలోని కళాభవన్ విద్యార్థి. మంచి చిత్రకారుడు, నాటకాల్లో మేకప్ వేశారు. మంచి మెజీషియన్ కూడా... ప్రింటింగ్ ప్రెస్‌ను ఏర్పాటు చేశారు. ఆ కాలంలోనే ప్రింటింగ్‌లో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం కోసం జర్మనీ వెళ్లాలనుకున్నారు. సినిమాకు సంబంధించిన వార్త ఒకటి పత్రికలో వచ్చింది. తనను ఆ వార్త బాగా ఆలోచింపజేసింది. మన దేశంలో కూడా సినిమాను ఎందుకు తీయకూడదు అనే ఆలోచన అతన్ని కుదురుగా ఉండనివ్వలేదు. తన వద్ద ఉన్న డబ్బు, మిత్రుల నుంచి తీసుకున్న అప్పు, జీవిత బీమా డబ్బు మొత్తం తీసుకొని సినిమా నిర్మాణానికి సంబంధించిన పరికరాలు కొనడానికి 1912లో ఇంగ్లాండ్ వెళ్లారు. అయితే ఫాల్కేకు తాను చరిత్ర సృష్టించ బోతున్నానని తెలియదు, అదే తన జీవితాన్ని పేదరికం లోకి నెట్టివేస్తుందనీ ఊహించలేదు. ఫాల్కే 1913లో రాజా హరిశ్చంద్ర, ఆదే సంవత్సరం మోహినీ భస్మాసుర, సత్యవాన్ సావిత్రి (1914) శ్రీకృష్ణ జననం (1918) కాళీయ మర్దన్ (1919) నిర్మించారు. ఆ తరువాత సినిమా రంగంలో క్రమంగా వ్యాపార ధోరణి మొదలైంది. దాంతో పాల్కే పక్కకు తప్పుకున్నారు. సినిమా ప్రేమ ఆయన్ని నిలువనివ్వలేదు. తన పలుకుబడి, పరిచయాలు ఉపయోగించి నిధులు సమీకరించి 1937లో గంగావతరణ సినిమా తీశారు. నిండా మునిగి పోయారు. సినిమాను వ్యాపారంగా చూసి ఉంటే ఆయన పరిస్థితి బాగానే ఉండేది. సినిమాను విపరీతంగా ప్రేమించి దెబ్బతిన్నారు. తన వారసులను పేదరికంలోకి నెట్టేశారు. ఆయన దేశానికి తీసుకు వచ్చిన సినిమాతో సినీ వ్యాపారులు కోట్లు సంపాదించారు. పాపులారిటీని, రాజకీయాల్లో పదవులు సంపాదించారు కానీ ఫాల్కే మాత్రం కటిక దరిద్రంలో మరణించారు. ఆయన కుమారుడు ముంబై వీధుల్లో చిల్లర వ్యాపారిగా జీవితం గడిపారు. బాగున్న రోజుల్లో ఫాల్కే ఫోర్డ్ కారును ఉపయోగించే వారు. 1920 ప్రాంతంలో ఆ కారులోనే షూటింగ్‌కు వెళ్లేవారు. తిరిగి సినిమా తీయాలని నిర్ణయించుకున్న కాలంలో దాన్ని అమ్మేశారు. ఆ కారు పెళ్ళిళ్ల ఊరేగింపునకు ఉపయోగించారు. ఐదేళ్ల క్రితం ఈ కారు నాసిక్ డంప్ యార్డ్‌లో లభించింది. తొలి భారతీయ సినిమా కెమెరాను ఫాల్కే జర్మనీ నుంచి తెప్పించారు. అదేమైందో ఇప్పుడు ఎవరికీ తెలియదు. సినిమా నిర్మాణానికి ఎలాంటి ఏర్పాట్లు లేని కాలంలో ఎంతో వ్యయ ప్రయాసల కోర్చి ఫాల్కే తొలి సినిమా తీశారు. ఫాల్కే భార్య సరస్వతి భారతీయ తొలి సినిమా రాజా హరిశ్చంద్ర నిర్మాణంలో కీలక భూమిక పోషించారు. ఆమెనే తొలి భారతీయ సినిమా టెక్నీషియన్. సరస్వతి షూటింగ్ సమయంలో వెలుతురు కెమెరాపై పడకుండా బెడ్ షీట్‌ను అడ్డుగా పట్టుకుని ఉండేవారట. షూటింగ్‌కు కావలసినవన్నీ సమకూర్చేవారు. రాత్రి పూట క్యాండిల్ వెలుగులోనే ఈ సినిమాకు సంబంధించిన సాంకేతిక పనులు నిర్వహించే వారు. సినిమా బృందం 60-70 మందికి ఆమెనే వంట చేసి పెట్టేవారు. రాజా హరిశ్చంద్రలో హరిశ్చంద్రుని కుమారునిగా ఫాల్కే కుమారుడు బాలచంద్ర నటించారు. తొలి భారతీయ బాలనటుడు అతనే. శ్రీకృష్ణ జననం, కాళీయ మర్దన్‌లో బాల శ్రీకృష్ణునిగా మందాకిని నటించారు. ఆమె ఫాల్కే పెద్ద కూతురు. ఆమెనే తొలి భారతీయ బాలనటి. భారతీయ సినిమా రజతోత్సవ వేడుకల్లో దాదాసాహెబ్ ఫాల్కే ఒక అనామకుడిగా కూర్చోవడం చూసిన శాంతారాం ఆయన్ని గుర్తించి వేదికపైకి తీసుకు పోయి 1938లో అప్పటికప్పుడు వేదికపై ఐదువేల రూపాయల పర్స్ అంద జేశారు. ఆ డబ్బుతో ఫాల్కే తిరిగి సినిమా తీస్తాడేమోనని చాలా మంది భయపడ్డారు. ఎందుకంటే సినిమా అంటే ఆ మహనీయునికి అంత పిచ్చి. అందరూ ఒత్తిడి తెచ్చి ఆ డబ్బుతో నాసిక్‌లో ఒక ఇంటిని కొనిపించారు. అప్పటి వరకు ఫాల్కేకు సొంత ఇల్లు కూడా లేదు. ఆ ఇంటిలోనే తుది శ్వాస విడిచారు..1971 లో ఆయన గౌరవార్థం ఇండియా పోస్ట్ ప్రత్యేక స్మారక తపాలా బిళ్ళను విడుదల చేసింది. ఫిబ్రవరి 16, 1944 న మరణించారు. 90 సినిమాలను నిర్మించిన భారతీయ సినిమా పితామహుడు దరిద్రంతోనే కన్నుమూసినా, ఈ నాటికీ అతని జీవన మూల్యాలు ఆదర్శంగా, స్ఫూర్తినిచ్చేవిగానే ఉన్నాయి. అతని పేరు మీద జాతీయ అవార్డుల సంరంభం ప్రతి యేటా జరుగుతున్నా, ఆయన జీవిత చరమాంకం ఎంతటి దైన్యావస్థలో గడిచిందో ఎవరూ తలచక పోవటం శోచనీయం.

# డిజిటల్ యుగంలోనూ ఆకలి భారతం!




ప్రపంచ దేశాలన్నింటిలో ఆహార ఉత్పత్తిలో మన దేశం రెండవ స్థానంలో ఉండడం ఒకవైపు, పోషకాహారలోపంలో అగ్రస్థానంలో ఉంటూనే ఆకలి కేకల్లో భారత్ తొలి స్థానంలో నిలవడం ఆశ్చర్యాన్ని కలిగిస్తున్నది. పాలు, పప్పుధాన్యాల ఉత్పత్తిలో ఇండియా ప్రథమ స్థానంలో ఉండగా బియ్యం, గోధుమలు, చక్కర, పల్లికాయ, కూరగాయలు, పండ్లు, చేపల ఉత్పత్తిలో ద్వితీయ స్థానంలో ఉన్నది. ఆహార ధాన్యాల ఉత్పత్తి క్రమేనా పెరిగినా, అదే క్రమంలో ఆకలి కూడా పెరగడం ఆశ్చర్యాన్ని కలిగిస్తున్నది. 2021 అంచనాల ప్రకారం ప్రపంచ జనాభాలో 10 శాతం పోషకాహారలోపంతో, 30 శాతం జనాభాకు తగిన ఆహారం దొరక్కపోవడం గమనించారు. కరోనా వైరస్ విజృంభనతో అదనంగా 11.8 కోట్ల ప్రజలు ఆకలి కోరలలో చిక్కుకున్నారు. కరోన క్రమశిక్షణల నడుమ ప్రజాహార పంపిణీ వ్యవస్థల వైఫల్యం, నిరుద్యోగం పెరగడం, ధరలు పెరగడం, అసమానతలు పెరగడంతో పేదలకు రెండు పూటల ఆహారం అందని ద్రాక్షే అయ్యింది.

భారత దేశంలో ఆహార ధాన్యాల ఉత్పత్తి:

2022-23లో 330 మిలియన్ టన్నుల రికార్డ్ స్థాయిలో ఆహారధాన్యాల ఉత్పత్తి జరిగి (2021-22లో 316 మిలియన్ టన్నులు, 2020-21లో 311 మిలియన్ టన్నులు, 2019-20లో 298 మిలియన్ టన్నులు, 2018-19లో 285 మిలియన్ టన్నులు) భారత దేశం ఆహారధాన్యాలలో స్వయంసంవృద్ధి స్థాయికి చేరినా, పోషకాహారలోపం 2018లో 13.8 శాతం ఉండగా 2020లో 15.3 శాతం వరకు క్రమంగా పెరుగుతూనే ఉన్నది. దేశంలో ఆహారధాన్యాల ఉత్పత్తి అధికమై, మిగులు స్థాయికి చేరినప్పటికీ నిరుద్యోగం, పేదరికంతో కొనుగోలు సామర్థ్యం కొరవడిన కారణంగా పోషకాహారలోపం, ఆకలి చావులు పెరుగుతూనే ఉన్నాయి. ఇండియాలో దాదాపు 14 శాతం (అనగా 190 మిలియన్లు) ప్రజలు పోషకాహారలోపంతో, 20 శాతం 5-ఏండ్ల లోపు పిల్లలు తక్కువ బరువుతో, 35 శాతం పిల్లలు స్టంటెడ్ గ్రోత్‌తో, 52 శాతం 15-49 ఏండ్లలోపు మహిళలు రక్తహీనతతో సతమతం అవుతున్నారు.

**గ్లోబల్ హంగర్ ఇండెక్స్-2023:** గ్లోబల్ హంగర్ ఇండెక్స్ - 2023 వివరాల ప్రకారం 125 దేశాల్లో ఆకలి సూచికలో భారతదేశ స్థానం అట్టడుగున 111వ స్థానంలో ఉండడం విస్మయాన్ని కలిగిస్తున్నది. 2020లో ఇండియా స్థానం 94 ఉండగా, 2021లో 101వ స్థానం, 2022లో 107వ స్థానం వరకు మరింత దిగజారడం గమనార్హం. దక్షిణ ఆసియాలోని పొరుగు దేశాల హంగర్ సూచికల స్థానాలతో పోల్చితే భారత్ వెనుకబడి ఉండడం విచారకరంగా ఉంది. ఐరాస ఆహార వ్యవసాయ సంస్థ (ఫుడ్ అండ్ అగ్రికల్చర్ ఆర్గనైజేషన్, యఫ్ ఏఓ) నిర్వచనం ప్రకారం ఆకలి సూచికలను గణించడానికి పోషకాహారలోపం (అండర్‌నురిష్‌మెంట్), చైల్డ్ వేస్టింగ్ (ఎత్తు కన్న తక్కువ బరువు ఉండడం), చైల్డ్ స్టంటింగ్ (వయసు కన్న తక్కువ ఎత్తు ఉండడం), చైల్డ్ మోర్టాలిటీ (పిల్లల మరణాల రేటు) అనబడే 4 అంశాలు పరిగణలోకి తీసుకొన్నారు.

భారత ఆహార భద్రత కార్యక్రమాలు:

ప్రపంచంలోనే అతి పెద్ద ఆహార భద్రత కార్యక్రమం 1975లో ఇండియా సమగ్ర బాలల అభివృద్ధి సేవలను ప్రారంభించింది. భారత ప్రభుత్వం చేపట్టిన పోషన్ అభియాన్, ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన, మధ్యాహ్న భోజన పథకం లాంటి పథకాలతో స్టంటింగ్, వేస్టింగ్, రక్తహీనత, తక్కువ బరువుగల శిశు జననాలను తగ్గించడానికి కృషి జరుగుతోంది. ఆహార భద్రత పథకంలో భాగంగా గర్భిణులు, పిల్లల తల్లులు, బాలలకు పోషకాహారం అందించే ప్రయత్నాలు ముమ్మరంగా చేపడుతున్నారు. పేదల కనీస అవసరాలు తీర్చడానికి ఆయుష్మాన్ భారత్, అంత్యోదయ, పియం కిసాన్, స్వచ్ఛ భారత్, ఉజ్వల, 100 రోజుల పనికి ఆహారపథకం లాంటివి కూడా ప్రజారోగ్య కల్పనకు దోహదపడుతున్నాయి. ఆహారధాన్యాల ఉత్పత్తి గరిష్ట స్థాయికి చేరినప్పటికీ, మిగులు నిల్వలు ఉన్నాయని సగర్వంగా చెప్పుకున్నప్పటికీ, పేదల కడుపుల్లో ఆకలి కేకలు వినపడడం ఆశ్చర్యాన్ని, ఆవేదనని కలిగిస్తున్నది. ఆహార నిల్వలు గోదాముల్లో పందికొక్కుల పాలు కావడంతో పాటు మురికివాడల్లో/గ్రామీణ నిరుపేదల కుటుంబాల కడుపుల్లో ఎలుకలు పరుగెడుతున్నాయి. మన దేశం స్థూలకాయం ఓ వైపున, బక్కచిక్కిన అస్థిపంజర అభాగ్య భారతీయ పేదలు మరో వైపు పెద్ద సమస్యగా నిలుస్తున్నారు. ప్రజల్లో కొనుగోలు సామర్థ్యం పెంచడానికి ఉద్యోగఉపాధుల కల్పన, ప్రజారోగ్య పరిరక్షణ చర్యలు, విద్య వసతుల కల్పన, లింగ సమానత్వ చర్యలు, జనాభా నియంత్రణ లాంటివి జరిగినపుడు అసమానతలు తొలగిపోయి అందరికీ పోషకాహారం అందుబాటులోకి వస్తుంది.

# నూతన ఆవిష్కరణల రూపకర్త

గెలీలియో గెలీల ఇటలీకి చెందిన భౌతిక శాస్త్రవేత్త, గణితజ్ఞుడు, భౌగోళిక శాస్త్రజ్ఞుడు, తత్వవేత్త. టెలిస్కోపు (దూరదర్శిని) ను వాడుకలోకి తెచ్చాడు.గెలీలియో గెలీలి (జననం 1564 ఫిబ్రవరి 15..మరణం 1642 జనవరి 8) ఇటలీలోని పీసా నగరంలో జన్మించాడు. చిన్న వయసులో తండ్రి వద్దనే విద్యాభ్యాసం చేశాడు. తరువాత పీసా విశ్వవిద్యాలయంలో వైద్య విద్యార్థిగా చేరాడు. అయితే అక్కడి గణితశాస్త్ర ఉపన్యాసాలకు ప్రభావితుడై వైద్యవిద్యను విడిచి, గణిత శాస్త్రాన్ని అధ్యయనం చేశాడు. ఆ తరువాత అక్కడే గణితశాస్త్రంలో ఉపన్యాసకులుగా చేరాడు. గెలీలియో కాలం అనగా 16 వ శతాబ్దం వరకు క్రీ.పూ. 4వ శతాబ్దంలో గ్రీకు తత్వవేత్త అరిస్టాటిల్ ప్రతిపాదించిన సిద్ధాంతాలే ప్రాచుర్యంలో ఉండేవి. సృష్టిలోని సత్యాలనన్నిటినీ స్వచ్ఛమైన ఆలోచనల ద్వారా మాత్రమే వివరించ వచ్చును. ప్రయోగాల ప్రమేయం ఏ మాత్రం అవసరం లేదన్నది అరిస్టాటిల్ సిద్ధాంతాల్లోని పెద్ద లోపం. అరిస్టాటిల్ సిద్ధాంతంతో ఏకీభవించని గెలీలియో పీసా గోపురం 180 అడుగుల ఎత్తు పైనుంచి 100 పౌండ్లు, 1 పౌండు బరువు గల రెండు ఇనప గుండ్లను ఒకేసారి క్రిందికి వదలి, అవి రెండూ ఒకే కాలంలో భూమిని చేరుకుంటాయని ప్రయోగం ద్వారా నిరూపించాడు. గురుత్వ త్వరణం గూర్చి ఆ కాలం నాటికే అర్థం చేసుకో గలిగాడు. 20 సంవత్సరాల వయసులో అయన ఒక రోజు ప్రార్థన కోసం చర్చికి వెళ్ళాడు. చీకటి పడుతున్న వేళలో చర్చి సేవకుడు దీపాలు వెలి గించగా ఎన్నో దీపాలు చర్చి పైభాగం నుండి వ్రేలాడుతూ ఉన్నాయి. ఆ దీపాలు ఉయ్యాల మాదిరి అటు, యిటూ ఊగటం గమనించాడు. వాటి డోలనా సమయాలు ఒకటేనని లెక్క వేశాడు. గెలీలియో కాలంనాటికి కచ్చితంగా కాల నిర్ణయం చేసే గడియారాలు లేనప్పటికి ఆయన డోలన కాలాలను గణించటం విశేషం. వైద్య విద్యార్థి కాబట్టి, నాడి కొట్టుకోవటం, గుండె కొట్టుకోవటం గురించి పరిచయం ఉంది కాబట్టి కాల నిర్ణయాన్ని తేలికగా చేయగలిగాడని అనుకోవచ్చు. ఈ పరిశీలన ఆధారంగా గెలీలియో "పల్స్ మీటరు" రూపొందించాడు.

పాండువా విశ్వవిద్యాలయంలో గణితశాస్త్ర ప్రధానాచార్యునిగా చేరాడు. అక్కడే గెలీలియో యాంత్రిక శాస్త్రం రచించాడు. ఇది



సామాన్యులకు కప్పీలు, తులాదండాలు, వాలుతలాల ద్వారా బరువులు సులభంగా ఎత్తడానికి ఉపకరించింది. ఆ సమయంలోనే వాయు థర్మామీటర్ ను, పల్లపు ప్రాంతం నుంచి ఎత్తుకు నీటిని చేరవేసి వ్యవసాయానికి ఉపయోగించే యంత్రాన్ని, గణితంలో వర్గాలు, వర్గమూలాలు కనుగొనే కంపాస్ పరికరాన్ని కనుగొన్నారు. ఆ సమయంలోనే లోలకాలు, వాయు తలాలపై కూడా కీలకమైన ప్రయోగాలు చేశాడు.

గెలీలియో మొట్టమొదటి నాణ్యత గల టెలిస్కోప్ నిర్మాత. ఆయన టెలిస్కోప్ గురించి విని సింగ్ ఆరోరియా మహారాజు వెనిస్ కు రమ్మని కబురు చేశాడు. ఆయన టెలిస్కోప్ చూసి ఎంతోమంది ఆశ్చర్య పడ్డారు. వెనిస్ చర్చి పైభాగానికి వెళ్ళి ఎంతో దూరంలో ఉన్న నౌకలను పది రెట్లు దగ్గరగా ఎంతో మంది గెలీలియో టెలిస్కోప్ ద్వారా చూడ గలిగారు. ఆయనను ప్రశంసించారు. ఈ టెలిస్కోప్ గెలీలియో పరిశోధనలో ముఖ్యమైనది. ఎన్నో విశ్వ రహస్యాలను గెలీలియో ఛేదించ గలిగాడు. బృహస్పతి గ్రహానికి ఉన్న ఉపగ్రహాలను గెలీలియో చూడగలిగాడు. గెలీలియో అప్పుడే కనుగొన్న టెలిస్కోపు ద్వారా శుక్రగ్రహ ఉపగ్రహాలను ప్రజలకు చూపించి నికోలస్ కోపర్నికస్ సూర్యకేంద్రక సిద్ధాంతాన్ని ధృవీకరించాడు. పాలపుంతలో కోట్లాది నక్షత్రాలు ఉన్నాయని ఊహించి చెప్పగలిగాడు. ఈ టెలిస్కోప్ ను ఉపయోగించి సేకరించిన సమాచారాన్ని బట్టి కోపర్నికస్ సూర్య కేంద్రక సిద్ధాంతంను బలపరిచాడు. క్రీ.శ 1616 లో గెలీలియో, సూర్యుడే కేంద్రమని సూర్యుని చుట్టే భూమి తిరుగుతుందని నిర్ధ్వందంగా ప్రకటించాడు. అప్పటికే మత గ్రంథాలలో ప్రముఖ స్థానాన్ని పొందిన భూకేంద్రక సిద్ధాంతాన్ని వ్యతిరేకిస్తున్నందుకు కోపర్నికస్ సిద్ధాంతాన్ని నిషేధించి, కొందరు మతాధికారులు గెలీలియో ప్రయోగాలు మత వ్యతిరేకమైనవని తీర్మానించారు. తన ప్రయోగాలను ఎన్నటికీ బహిర్గతం చేయనని ప్రమాణం తీసుకున్నారు. ఈ ప్రకటనకు ఆగ్రహం చెందిన చర్చి మతాధికారులు గెలీలియో ఎటువంటి ప్రకటనలు చేయకూడదని ఆంక్షలు విధించారు.

దీంతో క్రీ.శ.1630 వరకు గెలీలియో నోరు విప్పలేక పోయాడు. అయినా ఆయన తన వాదాలను విడిచి పెట్టలేదు. వాటిని పుస్తక రూపంలో వెలువరించాడు. 1632లో వెలువడిన ఈ "%ణఋశ్రీశీస్త్రబవం షశీఅషవతీఅఱఅస్త్ర్ ష్ట్రవ షశీ ష్ట్రఱవట షశీతీశ్రీస ంవఎర్వవఎం%" అనే గ్రంథం ఐరోపా ఖండంలో సారస్వత వేదాంత గ్రంథానికి ఉదాహరణగా పేర్కొంటారు. నిర్భయంగా తాను వాస్తవమని నమ్మిన శాస్త్రీయ విషయాలను వెల్లడించాడు. అయితే ఈ గ్రంథాన్ని ప్రజలు కోపర్నికస్ సిద్ధాంతాన్ని సమర్థించేదిగా భావిస్తున్నారని తెలుసుకున్న మతాధికారులు దీని ప్రచురణను నిలిపివేయడమే కాకుండా గెలీలియోకు యావజ్జీవ కారాగార శిక్ష విధించారు. క్రీ.శ. 1637 లో పాపం గెలీలియో గుడ్డి వాడయ్యాడు. అంతటి మహానుభావుడు శిక్షను అనుభవిస్తూనే 1642, జనవరి 8 తేదీన తన 78వ ఏట మరణించారు. శాస్త్రీయ వాస్తవాలను తెలియజేసి ఈ ప్రపంచమంతా వెలుగులు నింపాలని ప్రయత్నించిన ఒక మహా మనిషిని మూర?త్వం బలిగొంది.

# కుల నిర్మూలన సాధ్యమేనా!

ప్రపంచంలో ఎక్కడా లేని కుల వ్యవస్థ కేవలం మన దేశంలో మాత్రమే ఉంది. మూడు వేల ఏళ్ల కిందటి మనుస్మృతి మానసిక చట్టాల ఫలితంగా ఏ కులంలో పుట్టినవాడు ఆ కులంలోనే వివాహం చేసుకోవాలి, ఆ కులంలో చావాలి. ఇది మన భాంతదేశంలో మాత్రమే ఉన్న ఒక దుర్మార్గపు మానసిక నిబంధన. చట్టాలు అందరికి తెలియదు. కానీ, మనుస్మృతి మానసిక చట్టాలు వేల ఏళ్లగా వంశపారంపర్యంగా అక్షరాస్యులు, నిరక్షరాస్యులు అని తేడా లేకుండా అమలు చేస్తున్నారు. దీంతో కులం భారతదేశంలో క్యాన్సర్ కంటే ప్రమాదకరమైన జబ్బుగా మారింది. కులం కట్టుబాట్లను తొలగించడానికి దేశంలో అనేక ఆలోచనలు, ప్రణాళికలు రూపొందించబడ్డాయి. కుల నిర్మూలన జరగాలని కలలుకన్న వారి ఆశయాలు నేటికీ నెరవేరలేదు. జ్యోతిబా పూలే, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, కమ్యూనిస్టు నేతలు, నాస్తికవాదులు.. కుల నిర్మూలన కోసం అనేక త్యాగాలు చేశారు. కుల వ్యవస్థ కొనసాగింపు వివాహ వ్యవస్థలోనే దాగి ఉందని గ్రహించారు.కుల నిర్మూలన జరగాలని భారత రాజ్యాంగం నిర్దేశించుకున్నది. కుల నిర్మూలనకు కులాంతర వివాహాలు ఓ మెట్టులాగా ఉంటాయని భావించింది. కులాంతర వివాహాలను చేసుకున్న వారిని ప్రోత్సహిస్తూ ప్రభుత్వం కొన్ని పారితోషకాలు కూడా ఇస్తున్నది. అందుకే ఆ రోజుల్లోనే జ్యోతిబా పూలే పూజారి లేని అభ్యుదయ వివాహాలను పూలదండలు మార్చడం ద్వారా జరిపించారు. వారి అడుగుజాడల్లో నేటి పౌర సమాజం అభ్యుదయ వివాహాలను ప్రోత్సహించే సామాజిక బాధ్యతను గుర్తించాల్సిన అవసరం ఉన్నది. వివాహానికి 21 ఏళ్లు నిండిన యువకుడు, 18 ఏళు నిండిన యువతి ఉంటే చాలు. కులమేదైనా, మతమేదైనా, ప్రాంతమేదైనా, భాష వేరైనా, దేశం వేరైనా ప్రేమించుకొని జీవిత భాగస్వాములుగా వుండే హక్కు రాజ్యాంగబద్ధంగా కల్పించబడింది. వివాహానికి ముందు చూడాల్సింది కులం, మతం కాదు. ఆస్తులు అంతస్తులు అంతకన్నా కాదు. కట్నాలు, డబ్బులు అవసరమే లేదు, గుణం గొప్పదై ఉండాలి. మతం కంటే మానవత్వం ఉండాలి.

# మూడేళ్ల బాలుడుని కిడ్నాప్ చేసిన బీహార్ ముఠా

## ముఠాను పట్టుకున్న గ్రామస్తులు

## దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగింత



**వాస్తవ నేస్తం,ఖమ్మం:** మనం నిత్యం ఏదో పనుల్లో ఉండి పిల్లలను అజాగ్రత్త చేస్తూ ఉంటాం కానీ అదే అదునుగా భావించిన కొంతమంది కనురెప్ప మూసే లోపల అపహరించుకొని వెళుతుండడం ఇటీవలే మన మధ్యనే ఎన్నో చూస్తూ ఉన్నాం. తాజాగా అదే సంఘటన ఖమ్మం రూరల్ మండలం గుదిమల్ల గ్రామంలో గురువారం సాయంత్రం జరిగింది. వివరాల్లోకి వెళితే... వెంకటేష్ మూడేళ్ల కుమారుడు ఇంటి బయట ఆడుకుంటున్న సమయంలో బీహార్ నుంచి వచ్చిన పిల్లలను కిడ్నాప్ చేసే ముఠా సభ్యులు ప్రక్కనే గల పొలాల్లోకి ఎత్తుకొని వెళ్తున్న క్రమంలో అక్కడ పంటకు నీరు పెడుతున్న రైతులు వెంటబడి ఆ బాలుని రక్షించారు. ఎత్తుకెళ్తున్న వ్యక్తులను కూడా పట్టుకొని గ్రామంలో వారికీ దేహశుద్ధి చేసి స్థానిక పోలీస్ వారికీ అప్పగించారు. దీంతో గ్రామస్తులు జంకుతున్నారు.

# 12 మంది ఆశావహులు ఒక్క చాన్స్ ప్లీజ్

**ఖమ్మం :** రాజకీయ అనుభవజ్ఞులతో పాటు అసలు రాజకీయం తెలియని వ్యక్తులు సైతం కాంగ్రెస్ ఎంపీ టిక్కెట్ కోసం అర్రులు చాస్తున్నారు. ఇప్పటికే అధిష్టానం వద్ద దరఖాస్తుల గడువు ముగిసే నాటికి ఖమ్మం స్థానం నుంచి పోటీచేసేందుకు 12 మంది ఆశావహులు "ఒక్క చాన్స్ ప్లీజ్.." అంటూ దరఖాస్తు చేసుకున్నారు.ఖమ్మం నుంచి గతంలో పోటీ చేసి కేంద్ర మంత్రి పదవిని అలంకరించిన మాజీ మంత్రి రేణుకా చౌదరి, డిప్యూటీ సీఎం మల్లుభట్టి విక్రమార్క సతీమణి మల్లు నందిని, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సోదరుడు ప్రసాద రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనయుడు యుగంధర్ తో పాటు అసలు రాజకీయఅనుభవమే లేని బడా వ్యాపార వేత్త వంకాయలపాటి రాజేంద్ర ప్రసాద్ కూడా దరఖాస్తు చేసుకున్నారు. రాష్ట్ర కాంగ్రెస్‌లో సీనియర్ నేత వి.హనుమంతరావు సైతం ఖమ్మం పార్లమెంట్ కు పోటీ చేసేందుకు ఉవ్విళ్లూరుతున్నారు. రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖలో హెల్త్ డైరెక్టర్ గా పని చేసిన మాజీ అధికారి గడల శ్రీనివాసరావు కూడా ఎంపీ టిక్కెట్ కోసం దరఖాస్తు చేశారు. ఈయన మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో కొత్తగుడెం స్థానం నుంచి పోటీ చేసేందుకు ఉత్సాహం చూపి ఒక దశలో కేసీఆర్ కాళ్ళు మొక్కేందుకు సైతం వెనుకాడలేదు.మాజీ ఎమ్మెల్సీ పొట్ల నాగేశ్వరరావు, రాయల నాగేశ్వరరావు, మద్ది శ్రీనివాస్ రెడ్డి, నాగ సీతారాములు, వక్కలగడ్డసోమ చంద్రశేఖర్, వక్కలగడ్డ రూప ఖమ్మం ఎంపీ టిక్కెట్ కోసం దరఖాస్తు చేసుకున్న వారిలో ఉన్నారు. ఒక్క స్థానం కోసం 12 మంది పోటాపోటీ గా దరఖాస్తు చేసుకున్న పరిస్థితి గతంలో ఎన్నడూ లేదు.రాష్ట్రంలోవేగంగా మారుతున్న రాజకీయ పరిస్థితులు ఖమ్మం ఎంపీ టిక్కెట్ స్థాయిని అమాంతం పెంచేశాయి. అసెంబ్లీ ఎన్నికల్లో ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని పది స్థానాల్లో తొమ్మిదింటిలో కాంగ్రెస్ ప్రభంజనం సృష్టించడమే ఇందుకుకారణంగా స్పష్టమవుతోంది. మొత్తం 12 దరఖాస్తుల్లో ఆరింటిని పక్కన పెట్టేసి మిగిలిన ఆరు దరఖాస్తుల్లో అభ్యర్థిని ఎంపిక చేసే విషయాన్ని పరిశీలించాలని జిల్లా కాంగ్రెస్ నుంచి సూచనప్రాయ సందేశం అధిష్టానానికివెళ్లినట్లు తెలుస్తోంది. మొన్నటి ఎన్నికల్లో ఖమ్మం పార్లమెంట్ స్థానం పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో కాంగ్రెస్ మహా ప్రభంజనమే సృష్టించింది. ఈ నియోజక వర్గాల్లో అందరు అభ్యర్థులు పాతిక వేల పైచిలుకు మెజారిటీతోనే విజయం సాధించారు. దీంతో ఖమ్మం కాంగ్రెస్ ఎంపీ సీటు ఎవరికి దక్కినా వారు గెలవడం నల్లేరుపై నడకే కానుంది.ఖమ్మం కాంగ్రెస్ లో టిక్కెట్ కోసం పోటాపోటీ నెలకొనగా బీఆర్ఎస్ లో ఇందుకు భిన్నమైన వాతావరణం నెలకొంది. ఎలాగూ గట్టెక్కే పరిస్థితి లేని నేపథ్యంలో గులాబీ పార్టీలో ఆశావహులు కాదు కదా అసలు సిట్టింగ్ అభ్యర్థే పోటీ చేసేందుకు అనాశక్తి చూపుతున్నట్లు ఆ పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతోంది.2019లో జరిగిన ఎన్నికల్లో ఖమ్మం ఎంపీగా నామా నాగేశ్వరరావు తన సమీప కాంగ్రెస్ ప్రత్యర్థి రేణుకా చౌదరిపై విజయం సాధించారు. అయితే తాజాగా అసెంబ్లీ ఎన్నికల్లో ఖమ్మంలో కాంగ్రెస్ గాలి బలంగావీచిన క్రమంలో బీఆర్ఎస్ అభ్యర్థి గెలుపొందడం ఆషామాషీ విషయం కాదు.దీంతో సిట్టింగ్ ఎంపీ నామా కూడా పోటీకి ఉత్సాహం చూపడం లేదని ప్రచారం జరుగుతోంది. అయితే మొన్నటి ఎన్నికల తర్వాత జరిగినబీఆర్ఎస్ ఖమ్మం పార్లమెంట్ స్థాయి సమావేశంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సాక్షిగా మళ్లీ ఖమ్మం ఎంపీ స్థానం నుంచి పోటీ చేసేది నామానే అని స్పష్టం చేశారు. అయినప్పటికీ ఓటమి చవి చూడాల్సి వచ్చే ఈ స్థానంనుంచి ఆయన తెలివిగా తప్పించుకునే ఎత్తు వేస్తున్నట్లు పార్టీలో గుసగుసలు వినిపిస్తున్నాయి.నామా స్థానంలో ఒక బీసీకి టిక్కెట్ ఇచ్చి బలి చేసేందుకు పార్టీ పెద్దలు సమాలోచన చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికేఎంపీ స్థాయి హోదాలో ఉన్న ఆ బీసీ నాయకుడి బలహీనతను ఆసరాగా చేసుకుని పార్లమెంట్ టిక్కెట్ ను అతనికి కేటాయించే యోచన చేస్తున్నట్లు తాజా పరిస్థితులు కనిపిస్తున్నాయి.ఈమేరకు ఎన్నడూ లేనిది బీసీకార్డును బయటికి తీసి "ప్లే" చేస్తున్నట్లు చర్చ జరుగుతోంది. జనరల్ స్థానమైన ఖమ్మం ఎంపీ స్థానంలో గెలిచే అవకాశం ఉన్న ఏ ఒక్క సందర్భంలోనూ బీసీకి అవకాశం ఇవ్వకపోవడం గమనించాల్సిన విషయం తెలిసిందే.



# గులాబీ పార్టీలో నెంబర్ 2 హరీష్ రావేనా

**హైదరాబాద్ :** తెలంగాణలో అధికార కాంగ్రెస్, ప్రతిపక్షం బీఆర్ ఎస్ మధ్య వాటర్ వార్ తారాస్థాయికి చేరింది. రేవంత్ రెడ్డి సీఎంగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి కాళేశ్వరం ప్రాజెక్టులో అవకతవకలు, లొసుగులపై దృష్టిసారించారు. ప్రతిపక్షంలో ఉన్న సమయంలో కాళేశ్వరం ప్రాజెక్టులో భారీ ఎత్తున అవినీతి జరిగిందని ఆరోపణలు, విమర్శలు చేసిన రేవంత్.. అధికారంలోకి రాగానే ఆ అవినీతిని వెలికితీయడంపై దృష్టిపెట్టారు. ఈ క్రమంలో ఒక్కోఅడుగు ముందుకు వేస్తున్నారు. బీఆర్ ఎస్ ప్రభుత్వంలో జరిగిన అవినీతిని ప్రజల ముందు పెట్టడంలో రేవంత్ అండ్ కో సఫలమవుతోంది. గత ప్రభుత్వ హయాంలో అవినీతిపై కాంగ్రెస్ ప్రభుత్వం ప్రశ్నిస్తుండటంతో..ప్రతిపక్ష పార్టీ కొత్త వాదన తెరపైకి తెచ్చింది. నాగార్జున సాగర్, శ్రీశైలం ప్రాజెక్టులను కృష్ణా రివర్ మేనేజ్ మెంట్ బోర్డుకు (కేఆర్ఎంబీ) అప్పగించడాన్ని బీఆర్ఎస్ పార్టీ తప్పుపట్టింది. కాంగ్రెస్ హయాంలో తెలంగాణకు నీటి పంపకాల విషయంలో తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆ పార్టీ నేతలు వాదిస్తున్నారు. అయితే, ఆ పాపమంతా మాజీ సీఎం కేసీఆర్‌దేనని కాంగ్రెస్ నేతలు కౌంటర్ ఇస్తున్నారు. ఈ క్రమంలో అసెంబ్లీలో కృష్ణానది ప్రాజెక్టులు, కేఆర్ఎంబీ సంబంధిత అంశాలపై చర్చజరిగింది. అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు ఉత్తమ్, కోమటిరెడ్డిలు గత బీఆర్ ఎస్ ప్రభుత్వంలోనే తెలంగాణకు నీటివాటాను సాధించుకోవటంలో అన్యాయంజరిగిందని తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. కేసీఆర్ తెలంగాణకు దక్కాల్సిన నీటిని ఆంధ్రాకు అప్పగించారంటూ విమర్శించారు. కేసీఆర్ అసెంబ్లీకి ఎందుకు రావడం లేదని ప్రశ్నించారు. బీఆర్ ఎస్ ప్రభుత్వంలో ఆయనఆధ్వర్యంలో జరిగిన అవినీతి బయటపడుతుందనే కేసీఆర్ అసెంబ్లీకి రావడం లేదని కాంగ్రెస్ సభ్యులు అన్నారు. అయితే, అసెంబ్లీలో బీఆర్ ఎస్ తరపున హరీష్ రావు మాత్రమే అధికార పక్షానికి సమాధానం ఇచ్చేప్రయత్నం చేశారు. నీటి వాటాపై చర్చ ప్రారంభమైన సమయం నుంచి హరీష్ రావు, ఇద్దరు ముగ్గురు బీఆర్ ఎస్ సభ్యులు మాత్రమే కాంగ్రెస్ సభ్యుల వాదనలకు బదులిచ్చే ప్రయత్నం చేశారు. కేటీఆర్ సభలోఉన్నప్పటికీ కేవలం బ్యాక్ బెంచ్ కే పరిమితం అయ్యారు. కేసీఆర్ పై కాంగ్రెస్ సభ్యులు మాట్లాడుతున్నా.. కేటీఆర్ కౌంటర్ ఇచ్చేందుకు ఏమాత్రం ప్రయత్నం చేయకపోవటం బీఆర్ ఎస్ శ్రేణులకు ఇబ్బందికరంగా మారింది.బీఆర్ ఎస్ లో కేసీఆర్ తరువాత ఆయన తనయుడు కేటీఆరే అధ్యక్షుడిగా ఉంటాడని, మళ్లీ బీఆర్ ఎస్ అధికారంలోకి వస్తే సీఎం కాబోయేది కేటీఆరేనని బీఆర్ ఎస్ నేతలు చెబుతుంటాడు. కేటీఆర్ అభిమానులైతే అసెంబ్లీలో కాంగ్రెస్ ప్రభుత్వానికి సరియైన సమాధానం చెప్పేది ఒక్క కేటీఆరేనని గొప్పలు చెప్పుకోవటం చూస్తూనే ఉంటాం. అంతే కాకుండా బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడిగా కేటీఆర్ కేసీఆర్ ఆబ్సెన్స్ లో గట్టిగామాట్లాడాల్సి ఉంది. అయితే కేటీఆర్ రాష్ట్రంలో అతిముఖ్యమైన ప్రాజెక్టులు, కృష్ణా జలాల నీటి పంపకం వంటి అంశాలపై అసెంబ్లీలో చర్చజరుగుతుంటే కేటీఆర్ మాత్రం అసెంబ్లీలో వెనుక సీట్లలో కూర్చొని రిలాక్స్ అవ్వడం బీఆర్ ఎస్ శ్రేణులకు మింగుడు పడని అంశంగా మారింది. ప్రాజెక్టుల అంశంపై చర్చ కాబట్టి.. గత ప్రభుత్వంలో ఆ శాఖకు మంత్రిగా హరీష్ రావు ఉండటం వల్ల.. హరీష్ రావే అధికార పక్షం వాదనలకు సమాధానం చెప్పారని పలువురు బీఆర్ ఎస్ నేతలు చెబుతున్నప్పటికీ.. కేసీఆర్ తరువాత నేనే అని చెప్పుకునే కేటీఆర్ కు అన్ని అంశాలపై అవగాహన ఉండాలని, అన్ని విషయాల్లో ముందుండి అధికార పక్షం వాదనలనుతిప్పికొట్టాలని, కానీ, పార్టీ కష్టకాలంలో నాయకుడిగా ముందుండి నడిపే లక్షణాలు కేటీఆర్ లో లేవని పలువురు బీఆర్ ఎస్ నేతలు పేర్కొంటుండటం గమనార్హం. మరోవైపు.. అసెంబ్లీ సమావేశం ముగిసిన తరువాత కేటీఆర్ ఓ ట్వీట్ చేశారు.. ఆ ట్వీట్‌లో.. శాసనసభలో ఇవ్వాళ తమ పార్టీ ఎమ్మెల్యే హరీశ్ రావు ఒంటిచేత్తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని, మంత్రులను ఎదుర్కొన్నారని ప్రశంసించారు. దీనికితోడు.. బీఆర్ ఎస్ లో కేసీఆర్ తరువాత కేటీఆరే నెంబర్-2 అనుకుంటున్న కొందరు బీఆర్ ఎస్ ఎమ్మెల్యేలు, నేతలు.. అసెంబ్లీలో హరీష్ రావు దూకుడు చూసిన తరువాత

# కేసీఆర్ గైర్హాజర్‌కి కారణం ఏంటీ



**హైదరాబాద్ :** మొదటి అసెంబ్లీ సమావేశాల్లోనే కాంగ్రెస్‌ను ధీటుగా ఎదుర్కొన్నామని వచ్చే సమావేశాల నుంచి టైగర్ వస్తుందని కాంగ్రెస్ పరిస్థితి తేలిపోతుందని కేటీఆర్ పార్లమెంట్, అసెంబ్లీ నియోజకవర్గాల సమీక్షల సందర్భంగా దాదాపుగా ప్రతీ రోజూ ప్రకటనలు చేశారు. ఈ ప్రకటనలను చూసిన వారంతా కేసీఆర్ అసెంబ్లీకి హాజరు కావడం ఖాయమనుకున్నారు. కానీ కేసీఆర్ రావడం లేదు. ఒక రోజు వచ్చేస్తున్నారని మీడియాకు సమాచారం ఇచ్చారు. కానీ రాలేదు. మధ్యలో నల్లగొండ సభకు హాజరు కావడంతో అనారోగ్యం కారణాన్నీ చెప్పే పరిస్థితి లేదు. ఓ వైపు కాంగ్రెస్ పార్టీ పదే పదే కార్నర్ చేస్తోంది. ఎవరు మాట్లాడినా విలువ లేదని ప్రతిపక్ష నేత రావాల్సిందేనని డిమాండ్ చేస్తోంది. అసెంబ్లీకి రాని వ్యక్తికి ప్రజలు ఎందుకు ఓట్లేస్తారని రేవంత్ రెడ్డి ప్రశ్నిస్తున్నారు. ఇంత తీవ్రమైన దాడిని ఎదుర్కొంటున్నా కేసీఆర్ మాత్రం సభకు హాజరు కావడం లేదు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓడిపోయింది. అధికారానికి దూరమైంది. ఆ తర్వాత కేసీఆర్ నగర సమీపంలోని ఎర్రవెల్లిలోని తన ఫార్మ్ హౌస్ లో బాత్రూమ్ కి వెళుతూ జారిపడ్డారు. హైదరాబాద్ సోమాజీగూడ ఆస్పత్రిలో తుంటికి ఆపరేషన్ చేయించుకున్నారు. హైదరాబాద్ నందీనగర్ లోని తన ఇంట్లో ఆరు వారాల పాటు విశ్రాంతి తీసుకుని మళ్లీ ఫార్మ్ హౌస్ చేరుకున్నారు. పార్లమెంటు సభ్యులను ఉద్దేశించి మాట్లాడారు. నల్లగొండ సభకు హాజరయ్యారు. అయినా ఆయన మాత్రం అసెంబ్లీకి హాజరు కావడం లేదు. కేసీఆర్ సభకు హాజరు కాని అంశాన్ని కాంగ్రెస్ అడ్వాంటేజ్ గా తీసుకుంటోంది. కాంగ్రెస్ పార్టీ గెలిచిన తర్వాత ఇప్పటికి రెండుసార్లు అసెంబ్లీ సమావేశాలు జరిగాయి. తొలి సమావేశానికి గానీ బడ్జెట్ సమావేశాల ప్రారంభం సందర్భంగా ఉమ్మడి సభలను ఉద్దేశించి గవర్నర్ తమిళి సై చేసిన ప్రసంగానికీ దూరంగానే ఉన్నారు. మధ్యలో ఒకరోజు వచ్చి స్పీకర్ గడ్డం ప్రసాదరావు ఛాంబర్ లో ఎమ్మెల్యేగా ప్రమాణస్వీకారం చేసి వెళ్లారు తప్ప అసెంబ్లీ వైపు రాలేదు. "తెలంగాణ సమాజానికి నీళ్లు ప్రాణప్రాయం. కృష్ణా నదీ జలాలలపై ఐదారు జిల్లాలు ఆధారపడి బతుకుతున్నాయి. చర్చ జరుగుతున్నప్పుడు ఆ మహానుభావుడు ఫార్మ్ హౌస్ లో ఎందుకు దాక్కున్నాడు. ఇలా చేయడమంటే తెలంగాణ ప్రజల్ని అవమానించడమే. కీలకమైన చర్చ జరుగుతున్నప్పుడు ఆ పెద్దమనిషి సభకు రావాల్నా, లేదా. సభకు రాకుండా ఫార్మ్ హౌస్లో దాక్కుని తప్పించుకోవాలంటే ఎలా" అని అసెంబ్లీలో ప్రశ్నించారు తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి . తెలంగాణ ఉద్యమం పుట్టిందే నీళ్లు, నిధులు, నియామకాలపైన. అటువంటిది కృష్ణా నది జలాలపై నిర్మించిన ప్రాజెక్టులపై ఆధారపడి ఐదారు జిల్లాలు జీవనం సాగిస్తున్నాయి. అటువంటి ప్రాజెక్టులపై చర్చ సాగుతున్నప్పుడు కేసీఆర్ సభకు వచ్చి చర్చలో పాల్గొని సరైన సూచనలు, సలహాలు ఇవ్వడంతో పాటు తామంతే ఒకతాటిపై ఉన్నామనే సంకేతం ఇస్తే బాగుండేదని. కానీ కేసీఆర్ ఆ పని చేయలేదని భావిస్తున్నారు. ప్రాంతీయ పార్టీలు.. ఎక్కువగా వ్యక్తుల ప్రాతిపదికగా లేదంటే కుటుంబాల నాయకత్వంలోనే నడుస్తుంటాయి. దానికి మిగతా వాళ్లు కట్టుబడి ఉండాలని రూల్ లేకపోయినా అంతసూత్రం మాత్రం అలాగే ఉంటుంది. అసెంబ్లీకి ఎందుకు రాలేదు అని ఎవరైనా అడిగితే ఏ వైపు నుంచి సమాధానం రాదు. హరీశ్ రావు చెప్పింది కూడా అలాగే ఉంది. సభకు ఎందుకు రాలేదో చెప్పలేదు గాని 'కాంగ్రెస్ వాళ్లు కేసీఆర్ ని అనేంత మాత్రపు వాళ్లా' అని ఎదురుదాడి చేశారు. రేవంత్ రెడ్డితో కేసీఆర్ రాజకీయ వైరం గురించి చెప్పాల్సిన పని లేదు. రేవంత్ పేరును కూడా ఆయన ప్రస్తావించే వారు కాదు. ఇప్పుడు ఇప్పుడు అదే వ్యక్తి సీఎం కావడం, తాను కూర్చున్న కుర్చీలో కూర్చొని ఆదేశాలు ఇవ్వడంపై కేసీఆర్ జీర్ణించుకోలేకపోవచ్చునని అంచనావేస్తున్నారు. రేవంత్ రెడ్డికి గతంలో అసెంబ్లీలో చాలా సార్లు అవమానాలు జరిగాయి. అలాంటి అవమానాలు ఎదుర్కోవాల్సి వస్తుందన్న ఉద్దేశంతో కేసీఆర్ వెనుకడుగు వేస్తున్నారన్న అంచనాలు కూడా ఉన్నాయి. అయితే కేసీఆర్ పట్ల కాంగ్రెస్ కనీ..రేవంత్ కానీ అవమానకరంగా వ్యవహరిస్తే అది ప్రజల్లో ఆయనపై సానుభూతి పెరగడానికి కారణం అవుతుంది. అందుకే కాంగ్రెస్ అలాంటి ప్రయత్నం చేయకపోవచ్చునని.. కానీ పాలనలో లోపాలను మాత్రంగ గట్టిగా ప్రశ్నించే అవకాశం ఉంది. సమయానుకూలంగా వ్యవహరించడంలో కేసీఆర్ ను మించిన వారు ఉండరు. తనదైన వాగ్ధాటితో ఎంతటి వాళ్లనైనా తన దారిలోకి తెచ్చుకోగల చాతుర్యం ఆయనకు ఉంది. ఇప్పుడు కాకపోయినా వచ్చే సమావేశాలకు అయినా కేసీఆర్ హాజరవుతారని బీఆర్ఎస్ వర్గాలంటున్నాయి. కేసీఆర్ అసెంబ్లీకి హాజరవ్వాలనే అనుకుంటున్నారు. ఆయన అనుమతి లేకుండా కేసీఆర్ అసెంబ్లీకి వస్తారని .. టైగర్ వస్తుందన్న ఎలివేషన్లు ఇవ్వరు. అదే సమయంలో ఓ రోజు.. వచ్చేస్తున్నారని ప్రచారం కూడా చేశారు. కానీ పరిస్థితుల్ని బట్టి అసెంబ్లీకి హాజరు కావాలనుకుంటున్నారని అర్థం చేసుకోవచ్చంటున్నారు.

# పెళ్ళిలతో ఆర్థిక వ్యవస్థ లక్షల కోట్ల బూస్టర్ డోస్

**ముంబై :** ఇది మాఘమాసం. ఈ మాసంలో బలమైన ముహూర్తాలు ఉంటాయని, మరే నెలలోనూ ఇంతటి అద్భుత ఘడియలు ఉండవని బ్రాహ్మణ పండితులు చెబుతుంటారు. అందుకే.. వివాహాలు, గృహ ప్రవేశాలు సహా చాలా శుభకార్యాలను మాఘ మాసంలో జరిపిస్తుంటారు.మన దేశంలో, పెళ్లిళ్ల సీజన్‌కు ప్రారంభంగా మాఘ మాసాన్ని గుర్తిస్తారు. ఈ సీజన్‌లో దేశవ్యాప్తంగా లక్షలాది వివాహాలు జరుగుతాయని, దేశ ఆర్థిక వ్యవస్థ లక్షల కోట్ల బూస్టర్ డోస్ లభించొచ్చంటూ 'కాన్ఫెడరేషన్ ఆఫ్ ఆల్ ఇండియా ట్రేడర్స్ లెక్కగట్టింది. అంమి పరిశోధన విభాగం దేశవ్యాప్తంగా 30 నగరాలకు చెందిన వ్యాపారులు, సర్వీస్ ప్రొవైడర్లతో మాట్లాడి, ఒక రిపోర్ట్‌ను విడుదల చేసింది.'కాన్ఫెడరేషన్ ఆఫ్ ఆల్ ఇండియా ట్రేడర్స్ డేటా' ప్రకారం.. 2024 జనవరి 15 నుంచి 2024 జులై 15 వరకు ఉన్న వెడ్డింగ్ సీజన్‌లో (ఆరు నెలల కాలం) దేశవ్యాప్తంగా 42 లక్షల వివాహాలు జరుగుతాయి. ఈ కాలంలో వివాహ సంబంధిత కొనుగోళ్లు ఒ సేవల వినియోగం ద్వారా భారతదేశ ఆర్థిక వ్యవస్థకు సుమారు రూ. 5.5 లక్షల కోట్ల ఆదాయం సమకూరుతుంది. పెళ్లి ఖర్చుల రూపంలో దేశవ్యాప్తంగా మార్కెట్లలోకి భారీగా నగదు ప్రవాహం మొదలవుతుంది. ఈ పెళ్లిళ్ల సీజన్‌లో, దేశ రాజధాని దిల్లీలోనే 4 లక్షలకు పైగా వివాహాలు జరిగే అవకాశం ఉందని, దీని వల్ల దాదాపు రూ. 1.5 లక్షల కోట్ల వ్యాపారం జరుగుతుందని అంమి జాతీయ ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ ఖండేల్‌వాల్ చెప్పారు. గత ఏడాదిలో, 2023 డిసెంబర్ 14న ముగిసిన పెళ్లిళ్ల సీజన్‌లో దాదాపు 35 లక్షల వివాహాలు జరగ్గా, దాదాపు రూ. 4.25 లక్షల కోట్ల వ్యాపారం జరిగింది.

**ఈ సీజన్‌లో పెళ్లిళ్ల ఖర్చులు ఇలా ఉండొచ్చు...**

దాదాపు 5 లక్షల పెళ్లిళ్లలో, ఒక్కో వివాహానికి రూ. 3 లక్షల వరకు ఖర్చు చేస్తారని అంచనా. దాదాపు 10 లక్షల వివాహాల్లో, ఒక్కో శుభకార్యానికి రూ. 3 లక్షల నుంచి రూ. 6 లక్షల వరకు ఖర్చు అవుతుందని అంచనా. దాదాపు 10 లక్షల వెడ్డింగ్స్‌లో, ఒక్కో వెడ్డింగ్‌కు రూ. 6 లక్షల నుంచి రూ. 10 లక్షలు వ్యయం చేస్తారని లెక్కగట్టారు. దాదాపు 10 లక్షల పెళ్లిళ్లలో, ఒక్కో పెళ్లికి రూ. 10 లక్షల నుంచి రూ. 15 లక్షలు ఖర్చవుతుంది. దాదాపు 6 లక్షల వివాహాల్లో, ఒక్కో వివాహానికి రూ. 15 లక్షల నుంచి రూ. 25 లక్షలు వ్యయం అవుతుందని అంచనా. దాదాపు 60 వేల వెడ్డింగ్స్‌లో, ఒక్కో వెడ్డింగ్‌కు రూ. 25 లక్షల నుంచి రూ. 50 లక్షలు ఖర్చు చేస్తారని లెక్కించారు. దాదాపు 40 వేల పెళ్లిళ్లలో ఒక్కో పెళ్లికి రూ. 50 లక్షల నుంచి కోటి రూపాయలకు పైగా వ్యయం అవుతుందని అంచనా. ఇవన్నీ కలిపితే, ఈ ఆరు నెలల్లో, దాదాపు 42 లక్షల పెళ్లిళ్లలో వివాహ సంబంధిత కొనుగోళ్లు, సేవల ద్వారా రూ. 5.5 లక్షల కోట్ల వ్యాపారం జరుగుతుందని అంచనా. పెళ్లి ఖర్చు అంటే కేవలం వివాహం, భోజనాలకు అయ్యే వ్యయం మాత్రమే కాదు, ఇంకా చాలా ఉన్నాయి. పెళ్లికి ముందు ఇంటికి రిపేర్లు చేయించడం, రంగులు వేయించడం వంటివి చేస్తారు. కాబట్టి, ఆ రంగంలో వ్యాపారం ఎక్కువగా జరుగుతుంది. ఇంకా.. ఆభరణాలు, కొత్త బట్టలు, పాదరక్షలు, ఫర్నీచర్, డ్రై ఫ్రూట్స్, స్వీట్లు, పండ్లు, పూజ సామగ్రి, కిరాణా, తృణధాన్యాలు, గృహోపకరణాలు, ఎలక్ట్రికల్ వస్తువులు, బహుమతులు వంటి వాటికి డిమాండ్ పెరుగుతుంది. తద్వారా ఈ సీజన్‌లో దేశవ్యాప్తంగా వ్యాపారం భారీ స్థాయిసో నడుస్తుంది. మొత్తంగా చూస్తే.. పెళ్లిళ్ల సీజన్ వల్ల దేశ ఆర్థిక వ్యవస్థకు మేలు జరుగుతుంది, ప్రజలకు పెద్ద సంఖ్యలో ఉపాధి కూడా లభిస్తుంది.

# స్థానిక వార్తలు

## సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకల్లో పాల్గొన్న జుక్కల్ ఎమ్మెల్యే





**వాస్తవ నేస్తం,జుక్కల్:** నిజాంసాగర్ మండల కేంద్రంలో, తుంకి పల్లి తాండ లో సంత్ సేవాలాల్ మహారాజ్ 285 జయంతి వేడుకల్లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు హాజరయ్యారు. ఈ సందర్భంగా యువతులు బంజారా సాంప్రదాయ నృత్యంతో సందడి చేసి ఎమ్మెల్యేకు స్వాగతం పలికారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సంత్ సేవాలాల్ మహారాజ్ కేవలం గిరిజనుల ఆరాధ్య దైవం మాత్రమే కాదని, అందరికీ ఆరాధ్యుడేనని అన్నారు. గిరిజనులకు దశ-దిశను చూపి, హైందవ ధర్మం గొప్పదనం, విశిష్టతలను తెలియ జేయడానికే సేవాలాల్ మహారాజ్ జన్మించారని చరిత్రకారులు చెబుతారని తెలిపారు. బంజారా జాతి ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటేలా అహింసా సిద్ధాంతానికి పునాదులు వేశారని వెల్లడించారు. దీంతో శ్రీ సంత్ సేవాలాల్ ఇతర కులాల వారికి కూడా ఆదర్శ మూర్తిగా నిలిచారని పేర్కొన్నారు. ప్రతీ ఒక్కరూ మన సంస్కృతి సాంప్రదాయాలు కాపాడుకోవాలని సూచించారు. గిరిజనుల అభివృద్ధికి, సంస్కృతి, సాంప్రదాయాలకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పెద్దపీట వేస్తున్నారని తెలిపారు. తుంకి పల్లి తాండ లో ప్రజలు ఎమ్మెల్యే కి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ జెడ్పిటిసి జయప్రదీప్, వైస్ ఎంపీపీ మల్లికార్జున్,కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## ఈనెల 20న టియుడబ్ల్యూజే ఐజేయు సూర్యాపేట జిల్లా సర్వసభ్య సమావేశం

**జర్నలిస్టులు అధిక సంఖ్యలో తరలి రావాలి**

**టీయూడబ్ల్యూజేఐజేయు నాయకుల పిలుపు**

**వాస్తవ నేస్తం,కోదాడ:** ఫిబ్రవరి 20న తుంగతుర్తి లోని సిరి ఫంక్షన్ హాల్ లో సూర్యాపేట జిల్లా టియుడబ్ల్యూజే ఐజేయు జిల్లా సర్వసభ్య సమావేశానికి జిల్లా వ్యాప్తంగా ఉన్న జర్నలిస్టులు తరలిరావాలని టీయూడబ్ల్యూజే ఐజేయు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చలసాని శ్రీనివాసరావు, సూర్యాపేట జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కోల నాగేశ్వరరావు, డాక్టర్ బంటు కృష్ణ, జాతీయ కౌన్సిల్ సభ్యులు మిక్కిలినేని శ్రీనివాసరావు, ప్రెస్ క్లబ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి గింజల అప్పిరెడ్డి,శంకరమంచి రవీందర్ శర్మ, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్ష కార్యదర్శి బత్తుల మల్లికార్జున్, రెబ్బ విజయ కుమార్, జర్నలిస్టులపై దాడుల నిరోధక కమిటీ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బాదే రాము,కోదాటి విక్రమరావు లు బుధవారం ఒక ప్రకటనలో కోరారు. జర్నలిస్టుల హక్కుల కోసం టి యు డబ్ల్యూజే ఐజేయు అహర్నిశలు కృషి చేస్తుందని వారు వివరించారు. రాష్ట్ర మంత్రులు ఉత్తం కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, టీయూడబ్ల్యూజే ఐజేయు రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నిక కాబడిన విరహత్ అలీ,ఐజేయు జాతీయ కార్యవర్గ సభ్యులు కొణిజేటి సత్యనారాయణ, సూర్యాపేట జిల్లాలోని శాసనసభ్యులు, ఇతర ప్రజాప్రతినిధులు హాజరవుతారని వారు పేర్కొన్నారు. జర్నలిస్టులు కూడా సకాలంలో సమావేశానికి హాజరు కావాలని వారు విజ్ఞప్తి చేశారు.

## కూకట్పల్లి ఏసిపి శ్రీనివాస్‌ని కలిసిన సత్యం శ్రీరంగం



**వాస్తవ నేస్తం,కూకట్పల్లి:** కూకట్ పల్లి అసిస్టెంట్ కమీషనర్ ఆఫ్ పోలీస్ గా నూతనంగా భాద్యతలు స్వీకరించిన ఏసిపి శ్రీనివాస్ ని నేడు మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛాన్ని అందించి శుభాకాంక్షలు తెలియజేసిన కూకట్పల్లి పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా.సత్యం శ్రీరంగం, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, బాలాజీనగర్ డివిజన్ అధ్యక్షులు కృష్ణ రాజ్ పుత్. అనంతరం ఏసీపీ శ్రీనివాస్ కి శుభాకాంక్షలు తెలిపి సన్మానించారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణకు తమ సహాయ సహకారాలు ఉంటాయని, పోలీసులకు అన్ని రకాలుగా అండగా ఉంటామని ఏసీపి శ్రీనివాస్ తో అన్నారు.

## డ్రైనేజీ, సిసిరోడ్ల నిర్మాణాన పనులకు శంకుస్థాపన



**వాస్తవ నేస్తం,అనంతగిరి:** గ్రామ అభివృద్ధి పనుల కోసం మన స్థానిక ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి నిధులు మంజూరు చేయగా 25 లక్షల రూపాయల వ్యయంతో గ్రామంలో గుట్ట మీద ఉన్న అయ్యప్ప స్వామి దేవాలయం నందు సిసి రోడ్ల నిర్మాణా పనులకు, గ్రామ డ్రైనేజీ నిర్మాణ అభివృద్ధి పనులకు ముస్కు శ్రీనివాస్ రెడ్డి పలువురు శంకుస్థాపన చేశారు. ఆయన మాట్లాడుతూ.. మండల కేంద్రంలో అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బానోత్ బాబు, నాయక్, గ్రామ సర్పంచ్ వెన్నెపల్లి వెంకటేశ్వర్లు, దేగ కొండలు, కొండపల్లి వాసు, సత్యనారాయణ, కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణి



**వాస్తవ నేస్తం,సంగారెడ్డి:** టీఎస్సీపీఎస్ఈయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఎస్ఎస్సి1993- 94 బ్యాచ్ పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షులు, పోల శ్రీనివాస్ ల ఆధ్వర్యంలో సదాశివపేట హై స్కూల్ పదవ తరగతి విద్యార్థులకు ఉచితముగా స్టడీ మెటీరియల్ అందజేశారు. ఈ కార్యక్రమములో శ్రీనివాస్ మాట్లాడుతూ.. స్టడీ మెటీరియల్ వినియోగించుకుని విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు. ఈ కార్యక్రమములో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉమారాణి, ఉపాధ్యాయులు వెంకటరమణ, రాంరెడ్డి, శ్రీనివాస్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆలివ్ స్వీట్స్ అధినేత దొరరాజుని అభినందించిన ఎమ్మెల్యే మాధవరం





వాస్తవ నేస్తం,కూకట్పల్లి: ఆలివ్ స్వీట్స్ వారు విద్యార్థులకు ఇచ్చిన మిషన్ 10/10 కార్యక్రమంలో భాగంగా కూకట్పల్లి నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పదవ తరగతి లో అత్యుత్తమ ప్రతిభ గల విద్యార్థులను 15 మందిని ఎంపిక చేసి వారినీ ప్రోత్సహించేందుకు అతిపెద్ద సాఫ్ట్వేర్ కంపెనీలను, టీహబ్, ఇండియన్ బిజినెస్ స్కూల్ సందర్శించేందుకు నేడు తీసుకు వెళ్ళరు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆలివ్ స్వీట్స్ అధినేత దొర రాజు ని అభినందిస్తూ ఇటువంటి మంచి కార్యక్రమం నిర్వహించినందుకు ఎంతో సంతోషకరంగా ఉందని ఇందుకు కూకట్పల్లి నియోజకవర్గ పిల్లలను ఎంపిక చేసుకుని వారికి తోడ్పాటున అందిస్తున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఇలా పిల్లలకు ఒక మోటివేషన్ అందించడం వల్ల వాళ్ళు భవిష్యత్తులో ఏదో సాధించాలన్న తపన పెరుగుతుందని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు కూడా నేడు అత్యున్నత శిఖరాలకు చేరిన సందర్భాలు ఉన్నాయని అన్నారు. తల్లిదండ్రులు కూడా పిల్లలకు ఏది ఆసక్తి ఉంటే అందులో రాణించేటట్లు చూడాలని వారికి నచ్చిన సబ్జెక్టును ఎంపిక చేసుకునేలా ప్రోత్సహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ, ఆలివ్ స్వీట్స్ అధినేత దొర రాజు, ఎంఈఓ ఆంజనేయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## దేశవ్యాప్త కార్మికుల సమ్మె గ్రామీణ భారత్ బంద్ జయప్రదం చేయండి

**సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు వి ప్రవీణ్ కుమార్**




**వాస్తవ నేస్తం,సంగారెడ్డి:** దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక, రైతు, కూలీ, ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా రాజ్యాంగ హక్కులు కాపాడాలని, కార్మిక హక్కులు ఉండాలని శుక్రవారం జరిగే దేశవ్యాప్త కార్మికుల సమ్మె ను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ప్రవీణ్ కుమార్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా గురువారం సమ్మె జయప్రదం కోసం సదాశివపేట పట్టణంలో స్థానిక అంబేద్కర్ విగ్రహం దగ్గర నుండి బస్టాండ్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్ర బీజేపీ ప్రభుత్వం కార్మిక రైతు కూలీ వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ పెట్టుబడిదారుల సంక్షేమం కోసం పనిచేస్తుందన్నారు. దేశ సంపదను కొద్దిమంది బడా పెట్టుబడుదారులకు దారాదత్తం చేయడం సిగ్గుచేటు అన్నారు. సంపద సృష్టించే కార్మికులు రైతులు వ్యవసాయ కూలీలకు ఎలాంటి సౌకర్యాలు కల్పించడం లేదన్నారు. దేశంలో మత ప్రాతిపదికన రాజకీయాలు చేయాలని బీజేపీ కుట్రలు చేస్తుందన్నారు. దేశ అభివృద్ధి గురించి నిరుద్యోగుల గురించి కార్మికుల గురించి కనీసం ఏ ఒక్క రోజైనా ఈ ప్రభుత్వం మాట్లాడటం లేదన్నారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం అవలంబిస్తున్న వ్యతిరేక కార్మిక ప్రజా రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా శుక్రవారంజరిగే దేశవ్యాప్త సమ్మెలో గ్రామీణ భారత్ బంద్ లో అత్యధిక మంది పాల్గొన్న జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి యుసుబ్, రైతు సంఘం మండల కార్యదర్శి భూషణం, సిఐటియు నాయకులు రమేష్ గౌడ్ శ్రీనివాస్, మై బల్లి, రాజు నర్సింలు గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు శిక్షణ తరగతులు

వాస్తవ నేస్తం,సంగారెడ్డి: మండల సమాఖ్య కార్యాలయంలో చిరు వ్యాపారం చేస్తున్న మహిళలకు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. చిరు వ్యాపారం చేస్తున్న మహిళ లు అభివృద్ధి చెంది పెద్ద పెద్ద వ్యాపారాలు నెలకొల్పాలన్నారు. దానికి గాను ప్రభుత్వం ఆర్థిక సాయం అందజేస్తుందన్నారు. ఈ కార్యక్రమం లో అదనపు డిఆర్డిఓ భీమయ్య, డిపిఎం రవీందర్, శ్రీనివాస్, ఏపీఎం లు వెంకట్, సమతా, సత్యనారాయణ, సౌజన్య, ట్రైనర్లు, సీసీ లు, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.



# స్థానిక వార్తలు

## తహసీల్దార్‌కు సన్మానం



**వాస్తవ నేస్తం,ముధోల్:** మండల కేంద్రమైన ముధోల్ తహసీల్దార్ గా విట్టల్ నూతన బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా గురువారం ముధోల్ గ్రామ పెద్దలు యువకులు తహసీల్దార్ ను శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాం క్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్లు గడ్డం సుభాష్, దశరథ్, విడీసీ క్యాషి యర్ సాయినాథ్, మాజీ వార్డ్ సభ్యుడు బోజ న్న,శంకర్, హంపోలి సాయినాథ్,గోసుల రాజు,బి ప్రవీణ్,భూ షణ్,గణే ష్,బోజన్న,గడ్డం అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సైను మర్యాదపూర్వకంగా కలసిన ప్రెస్ క్లబ్ సభ్యులు



**వాస్తవ నేస్తం,బోనకల్:** మండల నూతన ఎస్సై గా బాధ్యతలు స్వీకరించిన కడగండ్ల మధుబాబును గురువారం ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎస్సై మధుబాబు మాట్లాడు తూ.. మండలంలో ప్రజలందరికీ అందుబాటులో ఉంటూ పోలీస్ స్టేషన్ కు వచ్చేదారులకు సమన్యాయం అందిస్తానని తెలిపారు. సమస్యలు పరిష్కరిస్తూ శాంతిభద్రతలను పరిరక్షించడానికి కృషి చేస్తానని అలాగే మండల మీడియా ప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీ నాయకులు సహకరించాలని కోరారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలు నిర్వహించే వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు డేగల వేలాద్రి, కార్యదర్శి భూక్యా శ్రీనివాసరావు, గౌరవ అధ్యక్షులు శ్రీనివాస్ రాథోడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ బడే, సహాయ కార్యదర్శి మందా సత్యానందం, కోశాధికారి షేక్ బాజీ షరీఫ్, సభ్యులు, షేక్ పెంటు సాహెబ్, మరసకట్ల సంజీవరావు, షేక్ మదర్ సాహెబ్, మాగీ ముఖేష్, నాగటి రాజశేఖర్, దారెల్లి రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

## బిచ్కుంద నూతన ఎస్సైని సన్మానించిన కాంగ్రెస్ నాయకులు



**వాస్తవ నేస్తం,జుక్కల్:** జుక్కల్ నియోజకవర్గం లోని బిచ్కుంద మండలం నూతనంగా ఎస్సై బాధ్యతలు స్వీకరించిన మోహన్ రెడ్డిని కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. గతంలో సిద్దిపేట్ ఎస్సై గా పనిచేసి బదిలీపై బిచ్కుంద కు వచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ యువ నాయకులు సాహిల్ షేట్కర్, కమల్ కిషోర్, షేట్కర్ రాజు సెట్, షెక్ పాషా సెట్, ఎంపీటీసీ అవార్డ్ సురేష్, సాయిని బసవరాజ్, దర్పల్ గంగాధర్ తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా సేవాలాల్ జయంతి



**వాస్తవ నేస్తం,కుత్బుల్లాపూర్:** సంత్ సేవాలాల్ మహారాజ్ 285వ జయంతి సందర్భంగా బంజారా సేవా సంఘం సభ్యులు, కార్పొరేటర్ బాలాజీ నాయక్, సంఘం సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించిన జయంతి వేడుకలో పాల్గొన్న సీనియర్ నాయకులు కోలన్ గోపాల్ రెడ్డి. ఈ సందర్భంగా సేవాలాల్ మహారాజ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంత్ సేవాలాల్ మహారాజ్ కేవలం గిరిజనుల ఆరాధ్య దైవం మాత్రమే కాదని, అందరికీ ఆరాధ్యుడేనని అన్నారు. గిరిజనులకు దశ-దిశను చూపి, హైందవ ధర్మం గొప్పతనం, విశిష్టతలను తెలియ జేయడానికే సేవాలాల్ మహారాజ్ జన్మించారని చరిత్రకారులు చెబుతారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఫ్లోర్ లీడర్ కార్పొరేటర్ ఆగం పాండు ముదిరాజ్, కార్పొరేటర్ ఏనుగుల శ్రీనివాస్ రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ సలీం, సీనియర్ నాయకులు చంద్రగిరి సతీష్, వెంకటేష్, బంజార సేవా సంఘం సభ్యులు, ఇతర ముఖ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాల అభివృద్ధి - మాజీ ఎమ్మెల్యే నారాయణరావు పటేల్





**వాస్తవ నేస్తం,ముధోల్:** కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాల అభివృద్ధి సాధ్యమని మాజీ ఎమ్మెల్యే బి. నారాయణరావు పటేల్ అన్నారు. గురువారం ముధోల్ మండలంలోని బ్రహ్మంగావ్, అష్ట, ఎడ్ బిడ్ గ్రామాల్లో ప్రజా ప్రతినిధులతో కలిసి సిసి రోడ్ల నిర్మాణానికి భూమి పూజ చేశారు. అదేవిధంగా గ్రామంలో కాంగ్రెస్ జెండాను ఆవిష్కరించి పార్టీలో చేరిన మాజీ సర్పంచ్ సుకన్య రమేష్ కు కండువా వేసి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమానికి పాటుపడుతుందని వెల్లడించారు. నియోజకవర్గంలో ఏడు కోట్ల 50 లక్షల వరకు సీసీ రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేసిందన్నారు. సిసి రోడ్ల నిర్మాణా నాణ్యతలో రాజీపడొద్దని సూచించారు. అధికారులు సైతం పక్షపాత ధోరణితో వ్యవహరించవద్దని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఆరు గ్యారెంటీలు అందే విధంగా చూడాలని కార్యకర్తలకు సూచించారు. పార్లమెంట్ ఎన్నికల తో పాటు సర్పంచ్, ఎంపీటీసీ- జడ్పిటిసి ఎన్నికల్లో కలిసికట్టుగా పని చేసి సత్తాచాటాలని అన్నారు. అష్ట గ్రామంలో లిఫ్ట్ ఇరిగేషన్ కు సంబంధించిన విషయమే మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. పార్టీలకు అతీతంగా ప్రజలకు మేలు చేసే విధంగా పనిచేయాలన్నారు. గ్రామాల అభివృద్ధి పాటుపడతానని పేర్కొన్నారు. కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ వారికి అండగా ఉంటానాని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీ చైర్మన్ జుట్టు అశోక్, మాజీ ఏఎంసీ చైర్మన్ ఆనందరావు పటేల్, బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శంకర్ చంద్రే, ముత్యం రెడ్డి, ముధోల్ మండలం ఇంచార్జ్ రావుల గంగారెడ్డి, ఎంపీటీసీలు ఆత్మ స్వరూప్, సునీత పోశట్టి, మాజీ సర్పంచులు సుకన్య రమేష్,యూత్ అధ్యక్షులు రావుల శ్రీనివాస్,కాంగ్రెస్ నాయకులు ప్రేమ్ నాథ్ రెడ్డి, కిషన్ పటేల్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన నీలం మధు

**కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఏఐసీసీ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ దీపా దాస్ మున్షి**

**ప్రజా పాలనలో నా వంతు పాత్ర నిర్వర్తిస్తా: నీలం మధు ముదిరాజ్**



**వాస్తవ నేస్తం,పటాన్చెరు:** ఎన్ఎంఆర్ యువసేన వ్యవస్థాపక అధ్యక్షుడు, యువనేత నీలం మధు ముదిరాజ్ కాంగ్రెస్ పార్టీ లో చేరారు. గాంధీభవన్ లో జరిగిన కార్యక్రమంలో ఏఐసీసీ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ దీపా దాస్ మున్షి, కాంగ్రెస్ కండువా కప్పి నీలం మధు ను పార్టీలోకి ఆహ్వానించారు. గాంధీ భవన్ కి బయలుదేరి ముందు చిట్కుల్ లోని మల్లికార్జున స్వామి దేవాలయంలో నీలం మధు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అక్కడి నుంచి పెద్ద ఎత్తున కార్యకర్తలతో గాంధీభవన్ కు బయలుదేరారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన అనంతరం నీలం మధు ముదిరాజ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీతో కలిసి పని చేయడానికి అవకాశం కల్పించిన అధిష్టానానికి ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రజలందరికీ సంక్షేమ%శీ% అందించే దిశగా ప్రజాపాలన కొనసాగిస్తుందన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీ ల అమలు విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశు ద్ధితో పనిచేస్తూ హామీల అమలుకి కృషి చేస్తుందన్నారు. ఇందిరమ్మ పాలన అందిస్తామని భరోసా ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ అదే దిశగా ముందుకు సాగుతూ ప్రజలందరికీ న్యాయం చేస్తుందని కొనియాడారు. కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు సంక్షేమ పాలనలో తాను సైతం భాగస్వామ్యం కావాలని నిర్ణయించుకొని కాంగ్రెస్ పార్టీలో చేరానని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీలో పనిచేసే అవకాశం కల్పించిన కాంగ్రెస్ అధినాయకత్వం ఆదేశాలకు అనుగుణంగా పని చేస్తూ అందరితో కలుపుగోలుగా ఉంటూ పార్టీ అభివృద్ధి కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. తనకు కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించిన ఏఐసీసీ అధినాయకత్వంతో పాటు రాష్ట్ర నాయకత్వానికి మరియు సహకరించిన నాయకులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన నీలం మధు ముదిరాజ్

వాస్తవ నేస్తం,పటాన్చెరు: కాంగ్రెస్ పార్టీలో చేరిన నీలం మధు ముదిరాజ్ సిఎం రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. తెలంగాణ అసెంబ్లీలో రేవంత్ రెడ్డి ని కలిసి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర స్వామి వారి ప్రతిమను అందించి పూలబుకే ఇచ్చి ఘనంగా సత్కరించారు. నీలం మధు చేరికను రేవంత్ రెడ్డి స్వాగతించారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. అనంతరం నీలం మధు మాట్లాడుతూ.. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలన కొనసాగిస్తూ అన్ని వర్గాలకు న్యాయం చేస్తున్న కాంగ్రెస్ పార్టీలో చేరడం సంతోషంగా ఉందన్నారు. పార్టీ అధినాయకత్వం ఆదేశాలకు అనుగుణంగా సైనికునిగా పనిచేస్తూ పార్టీ అభ్యున్నతికి పాటుపడతామని స్పష్టం చేశారు. రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో మెదక్ పార్లమెంటుపై కాంగ్రెస్ జెండా ఎగరవేసి రాహుల్ గాంధీ గారికి బహుమానంగా ఇస్తామని పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో రెవిన్యూ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారు, ఏఐసీసీ సెక్రటరీ రోహిత్ చౌదరి గారు,మక్తల్ ఎమ్మెల్యే శ్రీహరి గారు, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి గారు,రోహిన్ రెడ్డి గారు, రఘువీర్ గారు, తదితరులు పాల్గొన్నారు.



# రీ ఎంట్రీ ఇస్తున్న మెగా డాటర్



టాలీవుడ్ మెగా డాటర్ నిహారిక సినిమాలకు మళ్లీ రీ ఎంట్రీ ఇస్తోంది. RDXలాంటి బ్లాక్ బస్టర్ కొట్టిన మలయాళ నటుడు షాన్ నిగమ్ తో కలిసి నిహారిక నటించబోతుంది. షాన్ నిగమ్, కలైయరసన్, నిహారిక, ఐశ్వర్య దత్తా ప్రధాన పాత్రల్లో నటిస్తోన్న తాజా చిత్రం మద్రాస్ కారన్  ఈ సినిమాకు వాలిమోహన్ దాస్ దర్శకత్వం వహిస్తుండగా.. తాజాగా ఈ ప్రాజెక్ట్ లాంఛనంగా ప్రారంభమైంది. ప్రేమికుల రోజు సందర్భంగా ఈ చిత్ర షూటింగ్ పూజా కార్యక్రమాలతో మొదలైంది. ఈ కార్యక్రమానికి ప్రముఖ దర్శకుడు పాన్‌రామ్ ముఖ్య అతిథిగా హాజరై చిత్ర యూనిట్ కు శుభాకాంక్షలు తెలిపారు. వాలిమోహన్ దాస్ మాట్లాడుతూ.. మద్రాస్ కారన్ మంచి యాక్షన్, డ్రామా కథా చిత్రంగా ఉంటుందని చిత్ర షూటింగ్ చైన్నై, మదురై, కొచ్చి ప్రాంతాల్లో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇక ఈ సినిమాకు సంబంధించి మరిన్ని వివరాలు త్వరలోనే వెల్లడించనున్నట్లు దర్శకుడు తెలిపాడు.





# 'హరోం హర' టైటిల్ ట్రాక్

హీరో సుధీర్ బాబు పాన్ ఇండియా చిత్రం హరోం హర విడుదలకు సిద్ధమవుతోంది. సెహరి ఫేమ్ జ్ఞానసాగర్ ద్వారక దర్శకత్వంలో ఎస్ఎస్‌సి (శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర సినిమాస్) బ్యానర్‌పై సుమంత్ జి నాయుడు నిర్మించిన ఈ చిత్రం సుధీర్ బాబును మునుపెన్నడూ లేని ఇంటెన్స్ అవతార్‌లో ప్రజెంట్ చేస్తుంది. ఇప్పటికే విడుదలైన టీజర్ అందరినీ ఆకట్టుకుంది. మేకర్స్ ఇప్పుడు ఫస్ట్ సింగిల్- హరోం హరను విడుదల చేయడం ద్వారా మ్యూజిక్ ప్రమోషన్‌లను ప్రారంభించారు. చైతన్ భరద్వాజ్ స్కోర్ చేసిన ఈ ఎనర్జిటిక్ నెంబర్ దైవిక శక్తి అనుభూతి అందిస్తోంది, ఇది ఓ ఫెరోషియస్ హీరో అద్భుత కథ. కళ్యాణ్ చక్రవర్తి త్రిపురనేని ఈ పాటకు పవర్ ఫుల్ లిరిక్స్ రాశారు, దీనికి అనురాగ్ కులకర్ణి డైనమిక్ వాయిస్ తో ఆకట్టుకున్నారు. స్వరకర్త చైతన్ భరద్వాజ్ స్వయంగా ఎడిషనల్ వోకల్స్ అందించారు. పాటలో సుధీర్ బాబు బ్రూటల్ గా కనిపించారు. విజువల్స్ టాప్-నాచ్ గా ఉన్నాయి. ఈ సినిమాలో సుధీర్ బాబుకు జోడిగా నటిస్తున్న మాళవిక శర్మ కూడా ఈ పాటలో కనిపించింది. కంపోజిషన్, లిరిక్స్ , వోకల్స్, విజువల్స్ అన్నీ అద్భుతంగా వున్న ఈ ట్రాక్ చార్ట్‌బస్టర్ గా అలరుస్తుందని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు.చిత్తూరు జిల్లా కుప్పంలో 1989 నాటి నేపథ్యంలో సాగే హరోం హర కథలో సుధీర్ బాబు కుప్పం యాసలో డైలాగులు చెప్పనున్నారు. భారీ బడ్జెట్ తో రూపొందుతున్న ఈ చిత్రానికి ది రివోల్ట్ అనేది ట్యాగ్ లైన్.




# ఫ్యాన్స్ గెట్ రెడీ.. అదిరిపోయిన 'గాడ్జిల్లా వర్సెస్ కాంగ్'

ఇండియన్ సినిమా ఇండస్ట్రీలో గాడ్జిల్లా చిత్రాలకు ఉండే క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. విజువల్ వండర్ గా తెరకెక్కే ఈ సినిమాలు ప్రపంచవ్యాప్తంగా విడుదలై సంచలన విజయాలను అందుకోవడమే కాదు.. భారీ వసూళ్లను కూడా రాబడుతూ రికార్డ్స్‌ను క్రియేట్ చేస్తుంటాయి. మాన్‌స్టర్ యూనివర్స్‌లో భాగంగా ఇప్పటివరకు ఈ ఫ్రాంచైజీ నుంచి 4 సినిమాలు రాగా ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకున్నాయి. ఇదిలా ఉంటే.. తాజాగా ఈ ఫ్రాంచైజ్ నుంచి మరో సినిమా రాబోతుంది. గాడ్జిల్లా - కాంగ్: ది న్యూ ఎంపైర్  అంటూ ఈ సినిమా రానుండగా.. ఆడమ్ విన్ గార్డ్ దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ చిత్రాన్ని లెజెండరీ పిక్చర్స్ నిర్మిస్తుంది. ఇప్పటికే ఈ సినిమా నుంచి ఫస్ట్ లుక్‌తో పాటు టీజర్ విడుదల చేయగా ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఇదిలావుంటే తాజాగా ఈ సినిమా నుంచి మేకర్స్ ట్రైలర్ విడుదల చేశారు. ఇక ఫుల్ యాక్షన్ ప్యాక్డ్‌గా సాగిన ఈ ట్రైలర్ యూట్యూబ్‌లో రికార్డు వ్యూస్‌తో దూసుకుపోతుంది. ఇక ఈ చిత్రంలో రెబెక్కా హాల్, బ్రియాన్ టైరీ హెన్రీ, డాన్ స్టీవెన్స్, కైలీ హోట్ల్, అలెక్స్ ఫెర్న్స్, ఫాలా చెన్ తదితరులు ప్రధాన పాత్రలు పోషించారు. ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఈ సైన్స్ ఫిక్షన్ యాక్షన్ చిత్రం ఏప్రిల్ 12 2024న ఇంగ్లీష్, తమిళ్, హిందీ, తెలుగు భాషల్లో ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది.



# జర్మనీకి ఐకాన్ స్టార్

టాలీవుడ్ ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ జర్మనీకి పయనమయ్యాడు. జర్మనీలో జరిగే ప్రతిష్టాత్మకమైన 74వ బెర్లిన్ ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో పాల్గొనడానికి బెర్లిన్‌కు బయలుదేరాడు. సుకుమార్ దర్శకత్వం వహించిన బ్లాక్ బస్టర్ చిత్రం 'పుష్ప: ది రైజ్' సినిమా ప్రత్యేక ప్రదర్శనతో భారతీయ సినిమాకు ప్రాతినిధ్యం వహించడానికి అల్లు అర్జున్ సిద్ధంగా ఉన్నాడు. ఇక అల్లు అర్జున్ గురువారం ఉదయం హైదరాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి బెర్లిన్ వెళుతున్న వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఇక సినిమాల విషయానికి వస్తే ప్రస్తుతం పుష్ప-2లో నటిస్తున్నాడు. 'పుష్ప: ది రైజ్' సినిమాకు సీక్వెల్‌గా వస్తున్న ఈ చిత్రం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటుంది. రష్మిక కథనాయికగా నటిస్తున్న ఈ చిత్రానికి దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తుండగా.. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తుంది.

Vaasthava Nestham Telugu daily: Printed, Published Edited and Owned by: SYED QAMAR, Village: Adegonv ( K ), MDL: Ichoda, Dist: Adilabad, State: Telangana, Pin Code: 504307, Printed at AR printers, Village: Adegonv ( K ), MDL: Ichoda, Dist: Adilabad, State: Telangana, Pin code: 504307, TITLE CODE: TELMUL/2023/85744, EDITOR: SYED QAMAR Contact Number: 8099779988, Email: vntelugudaily@gmail.com, vaasthavanestham.com